జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి ఆదివారం 5 జూలై 2026 సంపుటి : 16 సంచిక : 298 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం సూర్యోదయం: 5:31 సూర్యాస్తమయం: 6:33 చంద్రోదయం: 10:24 । చంద్రాస్తమయం: 9:46 తిథి: బహుళ పంచమి ఉ. 9:47 వరకు, తదుపరి షష్ఠి నక్షత్రం: శతభిషం మ. 12:29 వరకు, తదుపరి పూర్వాభాద్ర యోగం: ఆయుష్మాన్ మ. 2:48 వరకు, తదుపరి సౌభాగ్యం, కరణం: తైతుల ఉ. 9:47 వరకు, తదుపరి గరజి రా. 9:38 వరకు, తదుపరి వణిజ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# 19 జిల్లాల్లో పత్తి విత్తనాలు ఫ్రీ







తెలంగాణలో పత్తి రైతులకు శుభవార్త.. ఉచితంగా విత్తనాల పంపిణీ ప్రారంభమైంది. జాతీయ ఉత్పాదకత పథకంలో 19 జిల్లాల ఎంపిక చేయగా.. రైతు వేదికల్లో పంపిణీ చేయనున్నారు. రైతులకు విత్తనాలతో పాటుగా ప్లాంట్ గ్రోత్ నియంత్రకాలు, మందులు కూడా ఇస్తారు. కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం భరించి సబ్సిడీపై ఈ విత్తనాలను ఉచితంగా రైతులకు ఇస్తున్నారు.తెలంగాణలో రైతులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రాష్ట్రంలోని 19 జిల్లాల రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఎంసీపీ (జాతీయ పత్తి ఉత్పాదకత పథకం) ఉచితంగా నోటిఫైడ్ బీటీ హైబ్రిడ్ పత్తి విత్తనాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులకు పంపిణీ చేయనున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఎంసీపీ పథకం కింద ప్రతిపాదనలు పంపగా.. పత్తి ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచే దిశగా 19 జిల్లాలను విత్తనాల పంపిణీ కోసం ఎంపిక చేశారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ కోదండరెడ్డి, విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డిలు అధికారులతో కలిసి పత్తి విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేశారు.

రాష్ట్రంలోని 19 జిల్లాల్లో విత్తనాలు పంపిణీ ప్రారంభిస్తారు. రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నల్గొండ, ఖమ్మం, జనగామ, వరంగల్, నారాయణపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, జోగులాంబ గద్వాల, కరీంనగర్, నిర్మల్, ఆదిలాబాద్, కుమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లోని రైతు వేదికల్లో విత్తనాలను పంపిణీ చేస్తారు. ఈ మేరకు రైతులు పత్తి విత్తనాల పంపిణీ విషయాన్ని గమనించాలి.రాష్ట్ర విత్తన సరఫరా సంస్థ ద్వారా ఈ 19 జిల్లాలో ఒక్కో రైతుకు గరిష్ఠంగా 2.5 ఎకరాల చొప్పున విత్తనాలు పంపిణీ చేస్తారు. ఈ లెక్కన చూస్తే మొత్తం 1,27,374 ఎకరాలకు సంబంధించి 50,950 మంది రైతులకు 6.33 లక్షల ప్యాకెట్ల పత్తి విత్తనాలను అందజేయనున్నారు. ఈ పత్తి విత్తనాలకు సంబంధించి.. కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం చొప్పున మొత్తం రూ.57.02 కోట్ల సబ్సిడీని భరిస్తున్నాయి. రైతులకు పత్తి విత్తనాలతో పాటుగా ప్లాంట్ గ్రోత్ నియంత్రకాలు, వేప నూనె వంటి మందులను రాయితీపై రైతులకు అందిస్తామని - మిగతా3లో

# ఫిరంగినాల కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



- గొలుసు కట్టు చెరువులకు ప్రాణాదారం ఫిరంగి నాలా
- ఒకప్పుడు నాలుగు నియోజకవర్గాల్లో సాగు, త్రాగునీటినీ అందించిన ఘనత
- నేడు కబ్జాలకు గురై ధ్వంసమైన ఫిరంగి నాలా కాలువ
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు

# దేశంలోనే తొలి సోలార్ మోడల్‌గా కొడంగల్



- దేశంలోనే తొలి సోలార్ మోడల్ మండలంగా కొడంగల్
- సమష్టి సహకారంతో నెల రోజుల్లో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు పూర్తి చేయాలి
- టీజీ రెడ్కో వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం.డి. ముషారఫ్ అలీ ఫరూఖీ, ఐఏఎస్.

# పార్టీ పేరుపై తగ్గేది లేదు

**హైదరాబాద్ :** కవిత పార్టీ ఏర్పాటు చేసిన తెలంగాణ రక్షణ సేన మరోసారి వివాదాల్లో చిక్కుకుంది. వివిధ వర్గాల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిగణలోకి తీసుకున్న ఎన్నికల సంఘం టీఆర్ఎస్ పార్టీ పెట్టుకునేందుకు అంగీకరించడం లేదు. కచ్చితంగా పేరు మార్చాల్సిందేనంటూ కవితకు లేఖ రాశారు. పదిహేను రోజుల్లో మూడు ప్రత్యామ్నాయాలు ఇవ్వాల్సిందే నంటూ స్పష్టం చేశారు. లేకుంటే రిజిస్ట్రేషన్ చేసుకున్న పార్టీ ఆటోమేటిక్‌గా ఎలాంటి సమాచారం ఇవ్వకుం డానే రద్దు చేస్తామని తేల్చేశారు. దీనిపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను న్యాయపోరాటం చేస్తానంటూ ప్రకటించారు.

**కోర్టుకు వెళ్తా: కవిత**

తెలంగాణ రక్షణ సేన పార్టీ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎత్తి చూపిన రెండు అభ్యంతరాలకు సమాధానం ఇచ్చామని కవిత ప్రకటించారు. ఎన్నికల సంఘ ఒత్తిడి చేస్తున్నట్టు ప్రత్యామ్నాయాలు ఇవ్వోమని వెల్లడించారు. తన పార్టీ పేరు విషయంలో కచ్చితంగా న్యాయపోరాటం చేస్తామని అన్నారు. కవిత ప్రకటనతో ఈ వివాదంలో మరో మలుపు తిరిగింది. ఇప్పటికే తన పార్టీ విషయంలో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేసి విజయం సాధించిన కవిత, ఇప్పుడు మరోసారి కోర్టు మెట్లు ఎక్కేందుకు సిద్ధమవుతున్నారు. కవిత పార్టీ ఏర్పాటు మొదటి రోజు నుంచి కూడా వివాదాల చుట్టే తిరుగుతోంది. ఏప్రిల్ 25న కవిత తన పార్టీ పేరును తెలంగాణ రాష్ట్ర సేనగా ప్రకటించారు. దీనికి అసోసియేషన్ పేర్కొనడంతోనే ప్రత్యర్థులు అనేక రకాలుగా విమర్శలు చేశారు. టీఆర్ఎస్‌గా పేర్కొన్న ఈ పార్టీకి ఈసీలో గుర్తింపు రాలేదు. తెలంగాణ రక్షణ సేనగా మార్చుకుంటే గుర్తింపు లభిస్తుందన్న సలహా మేరకు రోజుల వ్యవధిలోనే తెలంగాణ రాష్ట్ర సేన కాస్త తెలంగాణ రక్షణ సేనగా మారింది. అయినా దీని సంక్షిప్త రూపం టీఆర్ఎస్ ఉన్నందున ఆమె నుంచి




అప్పట్లో పెద్దగా అభ్యంతరాలు రాలేదు. తెలంగాణ ప్రజా జాగృతి, తెలంగాణ జాగృతి, తెలంగాణ రక్షణ సేన, తెలంగాణ రాష్ట్ర జాగృతి, తెలంగాణ ప్రజా శక్తి పేర్లను కూడా గతంలో కవిత పరిశీలించారు. అయితే ప్రజల్లోకి బాగా వెళ్లిన టీఆర్ఎస్ పేరుకి కలిసి వచ్చేలా తెలంగాణ రక్షణ సేనను ఫైనల్ చేసుకున్నారు. అయితే ఇప్పుడు దాన్ని పూర్తి స్థాయి రాజకీయ పార్టీగా రిజిస్టర్ చేయడానికి ఈసీ నుంచి అభ్యంతరం వ్యక్తమవుతోంది. ఇలా పార్టీలు రిజిస్ట్రేషన్ చేసే ముందు దరఖాస్తుదారు తరపున పత్రికల్లో ప్రకటనలు ఇవ్వాల్సి ఉంటుంది. వాటి ఆధారంగా ఎవరైనా అభ్యంతరాలు చెబితే ఎన్నికల సంఘం పరిశీలించి పార్టీ ఏర్పాటు చేయబోయే వారి నుంచి క్లారిఫికేషన్ అడుగుతుంది. అయితే మొదటి నుంచి వివాదంగా మారిన టీఆర్ఎస్ కలిసి వచ్చేలా ఏర్పాటు చేసిన పార్టీలపైనే అభ్యంతరాలు వస్తున్నాయి. అందుకే మరో మూడు ప్రత్యామ్నాయాలు చెప్పాలని ఈసీ సూచించింది. ఇప్పటికే తండ్రిని ఎదురించి పార్టీ పెడుతున్న కవిత వైపు నిలబడేందుకు పెద్ద నేతలు ఎవరూ ముందుకు రావడం లేదు. ఇప్పుడు తెలంగాణ ప్రజలకు బాగా పరిచయం అయిన టీఆర్ఎస్ పార్టీగా ప్రజల్లోకి వెళ్దామనే ప్లాన్‌కి ఈసీ చెక్ పెట్టేలా ఉంది. దీంతో ఆమె అనుచరుల్లో ఆందోళన మొదలైంది. ఆమె మాత్రం న్యాయపోరాటం చేస్తామని, విజయం సాధిస్తామని ధీమాతో ఉన్నారు.

# తల్లిదండ్రులు వద్దు.. ఆస్తి ముద్దు..!

**కల్లపరి గ్రామంలో వృద్ధ దంపతుల ఆవేదన**

**ఆస్తిపై కన్నేసి తోబుట్టువులను బయటికి పంపించాలనుకుంటున్న పెద్ద కుమారుడు..**

**న్యాయం చేయాలని అధికారులకు వేడుకోలు**

**కోడుమూరు :** కోడుమూరు మండలం కల్లపరి గ్రామంలో ఆస్తి వివాదం ఓ కుటుంబంలో తీవ్ర కలహాలకు దారితీసింది. జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తిని పెద్ద కుమారుడు తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుని, తమతో పాటు మిగతా ఇద్దరు కుమారులను ఇంటి నుంచి వెళ్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని వృద్ధ దంపతులు ఆరోపిస్తూ అధికారులను ఆశ్రయించారు. బాధితులు పడిగ పేతురయ్య (74), దీవెనమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వ్యవసాయ కూలి పనులు చేస్తూ పిల్లలందరికీ వివాహాలు జరిపించిన అనంతరం, 1995 జూలై 24న కల్లపరి గ్రామానికి చెందిన జాన్ మార్క్ వద్ద నుంచి సర్వే నంబర్ 629లో 2.5 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆ సమయంలో ఆర్థిక స్థోమత లేకపోవడంతో పూర్తి రిజిస్ట్రేషన్ చేయించకుండా అగ్రిమెంట్ రూపంలో వీలునామా తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఆ స్థలంలో తమ ముగ్గురు కుమారులకు ఒక్కొక్కరికి ఒక్కో ఇల్లు నిర్మించి ఇచ్చామని, ప్రస్తుతం వారు ఇంటి పన్ను, నీటి పన్నులు కూడా చెల్లిస్తూ నివాసం ఉంటున్నారని తెలిపారు.కుటుంబ బాధ్యతల ను పెద్ద కుమారుడు పడిగ ఇమ్మానియేల్‌కు అప్పగించగా, తమ పేరిట ఉన్న వీలునామా పత్రాన్ని దొంగిలించి 2015



జూలై 3న జాన్ మార్క్ ద్వారా తన పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపించారు. విషయం గురించి ప్రశ్నించగా, "ఈ స్థలం పూర్తిగా నాదే.. అందరూ ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోవాలి" అంటూ బెదిరిస్తూ, నిత్యం వేధింపులకు గురిచేస్తున్నాడని వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంపై శనివారం కోడుమూరు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. జిల్లా అధికారులకు కూడా ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. నమ్మకద్రోహానికి పాల్పడిన తమ పెద్ద కుమారుడు పడిగా ఇమ్మానియేల్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు మరియు ఇద్దరు కుమారులకు న్యాయం చేయాలని వృద్ధ దంపతులు కోరారు.

# హిందువులారా జాగోరే సర్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోంది

**కరీంనగర్ :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందిఇదే జరిగితే తెలంగాణలో హిందువులే మైనారిటీలయ్యే ప్రమాదంఅధికారులకు ప్రభుత్వం సహకరించడం లేదు,మజ్లిస్ తో కుమ్మక్కై కాంగ్రెస్ హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోంది.కష్టపడి పనిచేసి క్షేత్రస్థాయి నుండి ఎదిగే లీడర్ ను సమాజం గౌరవిస్తుంది20 ఏళ్ల రేవంత్ రాజకీయ జీవితానికి శు భాకాంక్షలు.6 గ్యారంటీలను అమలు చేయాలని కోరుతున్నా.అప్పులు, అవినీతి, అక్రమాలు తప్ప చేసిందేమీ లేదుకేంద్ర నిధులతోనే తెలంగాణలో అభివృద్ధి కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు చేసింది శూన్యం.రెండు పార్టీలు కలిసి రూ.10 లక్షల అప్పు చేసి జనంపై భారం మోపారుతెలంగాణను శ్రీలంక, పాకిస్తాన్ లా మార్చే ప్రమాదంగ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం 14, 15 ఆర్థిక సంఘం నిధులిస్తే జీతాలిస్తూ డైవర్ట్ చేస్తున్నారు.అప్పుల ఊబి నుండి బయటకు రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిందేవీబీజీ రామ్ జీ పథకంతో పనిదినాలు పెంచి ఆస్తులు సృష్టించడం తప్పా,దీనిపై కోర్టుకు వెళ్లడం ఏందిమోదీకి మంచి పేరొస్తే ఓర్వలేరా?కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్:వేములవాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రిరాష్ట్ర ప్రభుత్వం "సర్" ను ఉపయోగించుకుని హిందువల ఓట్లను తొలగించేందుకు పెద్ద ఎత్తున కుట్ర చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. సర్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు సహకరించడం లేదన్నారు. ఫలితంగా అధికారులు క్షేత్రస్థాయిలో హిందువుల ఇండ్లకు పూర్తిస్థాయిలో వెళ్లడం లేదన్నారు. తెలంగాణలోని హిందువులంతా జాగ్రుతం కావాలని, లేనిపక్షంలో తెలంగాణలో హిందువులంతా మైనారిటీలయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వేములవాడ నియోజకవర్గంలో మేడిపల్లి, బీమారం, కథలాపూర్ మండలాల్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. అందులో భాగంగా కాచారం గ్రామంలో 18 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభించారు. మరో 10లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. దమ్మన్నపేట గ్రామంలో 8 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రేవంత్ కు శు భాకాంక్షలు.కష్టపడి పనిచేసి క్షేత్రస్థాయి నుండి ఎదిగే లీడర్ ను సమాజం గౌరవిస్తుంది అందులో భాగంగా 20 ఏళ్ల రాజకీయ జీవితాన్ని పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు. కేసీఆర్ కూడా కష్టపడి పైకొచ్చిన నాయకులే. కానీ ప్రజలకిచ్చిన 6





గ్యారంటీలను అమలు చేయాలని కోరుతున్నా.

## ఉషోదయ కాలనీలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవ మహోత్సవాలు

**కుత్బుల్లాపూర్ జూలై 4 (ప్రజా జ్యోతి)** గాజులరామారం పరిధిలోని ఉషోదయ కాలనీలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించిన బ్రహ్మోత్సవ మహోత్సవాల్లో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి దివ్య ఆశీస్సులు పొందారు. అనంతరం కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, స్వామి వారి కృపా కటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షం నెలకొనాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.



## ప్రజల కోసం బ్రతికిన వీరుడు స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ జూలై 4 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ లోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా 79వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంగవీటి రంగా సామాన్య ప్రజలతో నిలబడి, సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన ధైర్యవంతుడైన నాయకుడిగా స్మరించబడతారు అని తెలియజేశారు. న్యాయం పట్ల ఆయనకున్న నిబద్ధత, పేదల పట్ల ఆయనకున్న శ్రద్ధ, ఆయన నిర్భయ నాయకత్వం అసంఖ్యాక ప్రజల హృదయాలలో ఆయనకు ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించిపెట్టాయి అని గుర్తు చేశారు. ఆయన స్మృతికి మన హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ, ప్రజా సేవ, ధైర్యం, ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధత అనే ఆయన ఆదర్శాల నుండి స్ఫూర్తిని పొందుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జంట నగరాల కాపు సంఘం అధ్యక్షులు మిరియాల రాఘవ రావు , మాజీ కార్పొరేటర్లు సుజాత, విజయలక్ష్మి, కమిటీ సభ్యులు లచ్చి బాబు, మల్లేశ్వరరావు, శ్రీధర్, బోనం నాయుడు, ప్రసాద్, రంజిత్, భాస్కరరావు, వెంకట్రావు, పవన్, చంటి, వెంకటేశ్వరరావు, సతీష్, భాను, నవీన్, పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ నాయకురాలు లక్ష్మీ భర్త లక్ష్మినారాయణా ను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జూలై 4,(ప్రజాజ్యోతి):** రామంతాపూర్ డివిజన్‌లోని అరవింద్ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు లక్ష్మి (భర్త: లక్ష్మీనారాయణ) అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన వైద్య సహాయం అందేలా చూడాలని సంబంధిత వారికి సూచించారు. ఎలాంటి అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బి ఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నులకు లయన్స్ క్లభ్ హోప్ ఫౌండేషన్ చేయూత

కొండ విజయ్ కుమార్

శేరిలింగంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి): విద్యాలో రాణిస్తున్న అక్క చెల్లెళ్ల కు రుత్విక, హర్షిణి లకు లయన్స్ క్లభ్ ఆఫ్ హోప్ ఫౌండేషన్ ద్వారా రూ 40,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. శనివారం హోప్ కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ 6 వ తరగతి చదువుతున్న విద్యార్థిని హర్షణికి నగదును అందచేశారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లభ్ సభ్యులు వడ్ల విష్ణుమూర్తి,మారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.చిన్నారులు కూకట్ పల్లిలో కి ఒక ప్రైవేట్ పాఠశాలల లో విద్యను అభ్యసిస్తున్నారు



# రామంతపూర్ డివిజన్ సర్ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జూలై 4,(ప్రజా జ్యోతి):** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్ ) కార్యక్రమంను రామంతాపూర్ డివిజన్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు ( బి ఎల్ ఓ లు), బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఎ లు)తో సమావేశమై కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు నిజమైన అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఓటర్లందరికీ అవసరమైన సర్ ప్రక్రియకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను అందజేసి, వాటిని సక్రమంగా నింపి సమయానికి సమర్పించేలా అవగాహన కల్పించాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా అధికారులు, పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు , బి ఎల్ ఓ లు బి ఎల్ ఏ లు అధికారులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాయకుడు వంగవీటి మోహనరంగా జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి



**కుత్బుల్లాపూర్ జూలై 4 (ప్రజా జ్యోతి)** ప్రజా మనిషి స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి కార్యక్రమంలో పాల్గొన్న లిమాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ పేదలు, బలహీన వర్గాల పక్షాన నిలబడి, వారి అభ్యున్నతి కోసం తన చివరి శ్వాస వరకు పోరాడిన ప్రజానాయకుడు వంగవీటి మోహన రంగా అని తెలియచేసారు. ప్రజలతో మమేకమై, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని వారి సేవలను కొనియాడారు. అనంతరం నిర్వాహక కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొని పేదలకు దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, ప్రగతినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి, మిరియాల రాఘవరావు మరియు నిర్వాహక కమిటీ సభ్యులు బోనం వేణు గోపాల్ నాయుడు,ముద్రగల్ల రాఘవేంద్ర ప్రసాద్, కూనపరెడ్డి వెంకట్రావు, పంతం పవన్, పిండి చిన్న, పి వి మరియు వంగవీటి రంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఉప్పల్ విద్యార్థులకు అన్న-అక్క మెంటర్‌షిప్ కార్యక్రమం

కృత్రిమ మేధస్సు (ఏ ఐ) డిజిటల్ లెర్నింగ్ తరగతుల ప్రారంభం



**ఉప్పల్,జూలై 4,(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "అన్న-అక్క మెంటర్‌షిప్ కార్యక్రమం" లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ విద్యార్థులు నేటి నుండి ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ – ఏ ఐ ),డిజిటల్ లెర్నింగ్,డిజిటల్ అక్షరాస్యత అంశాలపై ప్రత్యేక తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు జడ్పీహెచ్‌ఎస్ జామీల్‌పేట్, జడ్పీహెచ్‌ఎస్ ఘట్‌కేసర్ ఎంపీయూపీఎస్ నారపల్లి, జడ్పీహెచ్‌ఎస్ మన్సూరాబాద్ పాఠశాలల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఏ ఐ,డిజిటల్ టూల్స్ వినియోగం, సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం, డిజిటల్ లిటరసీ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ ప్రాక్టికల్ ఆధారిత బోధన అందించ నున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో పాఠశాల విద్యార్థులకు ఏ ఐ డిజిటల్ నైపుణ్యాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతికతను అర్థం చేసుకొని భవిష్యత్ విద్యా, ఉపాధి అవకాశాలకు సిద్ధమవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న కళాశాల విద్యార్థులను అభినందిస్తూ, బాధ్యతాయుతంగా బోధన నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల నోడల్ అధ్యాపకులు డా. చి. సత్యనారాయణ, డా. యమున, డా. వి. శ్రీనివాస్ రావు విద్యార్థులతో కలిసి ఆయా పాఠశాలలను సందర్శించి తరగతుల ప్రారంభాన్ని పర్యవేక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కళాశాల బృందాన్ని స్వాగతించి కార్యక్రమానికి తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ అన్న-అక్క మెంటర్‌షిప్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో కృత్రిమ మేధస్సు (ఏ,ఐ), డిజిటల్ లెర్నింగ్, డిజిటల్ అక్షరాస్యత సాంకేతిక నైపుణ్యాల పట్ల ఆసక్తిని పెంపొందించి, వారిని భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# చెన్నాపురం చెరువుల్లో దోమల నివారణ



**జవహర్ నగర్ జులై 4 (ప్రజా జ్యోతి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాలమేరకు కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రామలింగం ఆధ్వర్యంలో ఎంటమాలజీ విభాగం చంద్రపురి కాలనీ డివిజన్ చెన్నాపురం చెరువు లో దోమ లార్వా నివారణకు డ్రోన్ స్ప్రేయింగ్ కార్యక్రమం చేపట్టడం జరిగినది. కార్యక్రమంలో డి.ఈ సంతోష్ ,అసిస్టెంట్ ఏంటమలాజిస్ట్ భాస్కర్, తిరుపతి రాజు,వార్డ్ ఎంటమాలజీ సూపర్వైజర్లు , శ్రీనివాస్, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# వన్ డే వన్ వార్డ్ దీప్తి శ్రీనగర్ వార్డులో పౌర సమస్యలపై సమీక్ష

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ మున్సిపల్ కమిషనర్ సృజన



**శేరిలింగంపల్లి,జూలై 04 (ప్రజాజ్యోతి):** వన్ డే, వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఆరెకపూడి గాంధీ. ఎమ్మెల్యే, శేరిలింగంపల్లి, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్,వివిధ శాఖల అధికారులతో కలిసి శేరిలింగంపల్లి జోన్, మియాపూర్ సర్కిల్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ వార్డును సందర్శించి స్థానిక నివాసితులు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులతో సమావేశమై పౌర సమస్యలు,మౌలిక వసతుల అవసరాలను సమీక్షించారు.ఈ సందర్భంగా పార్కులు, ఓపెన్ జిమ్‌లు,బహిరంగ ప్రదేశాల అభివృద్ధి, రోడ్ల అనుసంధానం, పెండింగ్ రోడ్డు పనులు,స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు,డ్రైనేజీ,స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు,పూడిక తొలగింపు, తాగునీటి సరఫరా,దోమల నియంత్రణ, సౌకర్య స్థలాలపై ఆక్రమణల తొలగింపు,వీధి దీపాలు,పారిశుద్ధ్యం, ఇతర పౌర సౌకర్యాల మెరుగుదల వంటి అంశాలను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి గుర్తించిన అన్ని సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించి, వార్డులో పౌర సేవలను మరింత మెరుగుపరచాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

# ఇన్‌లైన్ హాకీ డెవలప్‌మెంట్ క్యాంప్ విజయవంతం



**కుత్బుల్లాపూర్ జూలై 4 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ (౧=ూూ) ఆధ్వర్యంలో, వనస్థలి స్కేటింగ్ అకాడమీ ఆతిథ్యంలో నిర్వహించిన ఇన్‌లైన్ హాకీ డెవలప్‌మెంట్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు క్రీడాకారులను తీర్చిదిద్దడంతో పాటు, ఆధునిక ఇన్‌లైన్ హాకీ నైపుణ్యాలు, ఫిట్‌నెస్, వ్యూహాత్మక ఆటతీరు, జట్టు సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. క్యాంప్ ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రాజగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇండియన్ టీమ్ కోచ్ నికోలాను అసోసియేషన్ అదనపు కార్యదర్శి వి. విఠల్, నిర్వాహక కార్యదర్శులు జి. అజయ్, సత్యం, యాదయ్య, శ్రీను ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ అందించినందుకు ఆయనను అభినందించారు. క్యాంప్‌లో పెద్ద సంఖ్యలో స్కేటర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. క్రీడాకారులకు ఇన్‌లైన్ హాకీలో సాంకేతిక నైపుణ్యాలు, ఫిట్‌నెస్, ఆట వ్యూహాలు, టీమ్ వర్క్‌పై కోచ్ నికోలా శిక్షణ ఇచ్చారు. క్యాంప్ ఇన్‌చార్జి, తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధి, వనస్థలి స్కేటింగ్ అకాడమీ వ్యవస్థాపకుడు తంగుటూరి నాగరాజు మాట్లాడుతూ, కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అసోసియేషన్ పదాధికారులు, కోచ్‌లు, తల్లిదండ్రులు, క్రీడాకారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# 191 వారాలుగా నిరంతరంగా కొనసాగుతున్న హోప్ ఫౌండేషన్ సేవలు

హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి):** పేదవాడి ఆకలి తీర్చడాన్ని మించిన పుణ్యకార్యం లేదని పెద్దలు చెబుతుంటారు.ఆ మాటను ఆచరణలో చూపిస్తూ హోప్ ఫౌండేషన్ గత 191 వారాలుగా నిర్విరామంగా అన్నదాన యజ్ఞాన్ని నిర్వహిస్తూ మానవతా సేవలో ఆదర్శంగా నిలుస్తోంది. ప్రతి శనివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమం ఎందరో నిరుపేదలకు, అన్నార్తులకు ఆశాకిరణంగా మారింది. చందానగర్ పరిధిలో శనివారం హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.ఆకలితో వచ్చిన వేలాది మంది అన్నార్తులకు ప్రేమతో,ఆప్యాయతతో రుచికరమైన భోజనాన్ని వడ్డించారు. ప్రతి ఒక్కరికీ గౌరవప్రదంగా అన్నప్రసాదం అందించడం ద్వారా హోప్ ఫౌండేషన్ తన సేవా తత్వాన్ని మరోసారి చాటిచెప్పింది. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ... వారానికి ఒకసారి అన్నదానం చేయడం ఒక విషయం అయితే, ఎటువంటి విరామం లేకుండా 191 వారాల పాటు నిరంతరంగా నిర్వహించడం నిజంగా అద్భుతమైన యజ్ఞమని కొనియాడారు. వేలాది మంది తరలివచ్చినప్పటికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అందరికీ క్రమశిక్షణతో అన్నప్రసాదం అందేలా ఫౌండేషన్ ప్రతినిధులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.భోజనం కోసం వచ్చిన ప్రతి ఒక్కరూ సంతృప్తిగా భోజనం చేసి వెళ్లేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఆకలితో వచ్చిన వారి కడుపు నింపి,వారి ముఖాల్లో ఆనందం చూడటమే తమ లక్ష్యమని హోప్ పౌండేషన్ ఛైర్మెన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన జిల్లా గణేష్ నేత



**కుత్బుల్లాపూర్ జూలై 4 (ప్రజా జ్యోతి)** వంగవీటి మోహనరంగ జయంతి సందర్భంగా నివాళ్ళు అర్పించిన జిల్లా గణేష్ నేత . ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ప్రముఖ నాయకుడిగా పేరుగాంచిన వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా, నేడు ఆల్విన్ డివిజన్ ఎల్లమ్మబండలో వంగవీటి మోహన్ రంగా అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్లోని అధ్యక్షులు శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత కార్యకర్తలతో కలిసి ఆయనకు నివాళ్లు అర్పించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ నాయకుడిగా ప్రజా సమస్యలపై పోరాటం చేసి పేదల సంక్షేమం, భూమి పట్టాల పంపిణీ, ప్రజల సమస్యలపై నిరాహార దీక్షలు చేపట్టి, ప్రజా సమస్యలు తీర్చి ప్రజల కోసం బ్రతికిన గొప్ప నాయకుడు,వంగవీటి రంగా జయంతి మరియు వర్ధంతి ప్రతి సంవత్సరం అనేక మంది అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నివాళులు అర్పిస్తారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాస్కర్ సత్యనారాయణ రూబెన్ రెహాన్ సీనియర్ నాయకులు, మహిళలు, కాలనీవాసులు, అభిమానులు,యువకులు పాల్గొన్నారు

# గచ్చిబౌలి ఐఐఐటీలో విద్యార్థి అనిరుద్ ఆత్మహత్య

ఆరో అంతస్తు నుంచి దూకి బీటెక్ విద్యార్థి బలవన్మరణం

అనారోగ్యం, కుటుంబ సమస్యలే కారణమా

ఖమ్మం జిల్లా విద్యార్థిగా గుర్తింపు



**శేరిలింగంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ గచ్చిబౌలిలోని ఐఐఐటీలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి శనివారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హాస్టల్ భవనం ఆరో అంతస్తు నుంచి దూకి అక్కడికక్కడే మృతిచెందాడు.మృతుడు ఖమ్మం జిల్లాకు చెందిన అనిరుద్(20)గా పోలీసులు గుర్తించారు.అతడు బీటెక్ కంప్యూటర్ సైన్స్ రెండో సంవత్సరం చదువుతున్నాడు.గత కొంతకాలంగా అనారోగ్యం,కుటుంబ సమస్యలతో బాధపడుతున్నట్లు ప్రాథమికంగా తెలిసింది. శనివారం తెల్లవారుజామున తాను ఉంటున్న హాస్టల్ బిల్డింగ్ ఆరో అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఖమ్మంలో ఉన్న తల్లిదండ్రులకు సమాచారం అందించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. విద్యార్థి మృతితో తోటి విద్యార్థులు,సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు.

# గుల్మోహార్ రెసిడెన్సీ నివాసితుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం



**ఉప్పల్,జూలై 4,(ప్రజాజ్యోతి):** గుల్మోహార్ రెసిడెన్సీ నివాసితులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మాజీ కార్పొరేటర్ గోల్లూరి అంజయ్య తో కలిసి అపార్ట్‌మెంట్ లో నెలకొన్న సమస్యలు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ (ఓసీ ) అంశం, అలాగే నివాసితుల భద్రతకు సంబంధించిన సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. గుల్మోహార్ నివాసితులు మాట్లాడుతూ, బిల్డర్ ఇప్పటికీ అనేక ప్రాథమిక సౌకర్యాలను పూర్తి చేయకుండా ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అన్ని సౌకర్యాలు పూర్తయ్యి సంబంధిత నిబంధనలు అమలైన తర్వాత మాత్రమే ఓసీ జారీ చేయాలని కోరారు. అలాగే గుల్మోహార్ రెసిడెన్సీ ప్రధాన ద్వారం ఎదురుగా ఉన్న రహదారిపై అధిక వేగంతో వాహనాలు ప్రయాణిస్తున్నందున ప్రజల భద్రత దృష్ట్యా అత్యవసరంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులకు లేఖ రాసి, నివాసితుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పాపారాయుడు నగర్ లో విస్తృతంగా సర్ వెరిఫికేషన్

## ప్రజలు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉదయ్ రావు పిలుపు

**కూకట్ పల్లి, జూలై 04 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియను మరింత పారదర్శకంగా, తప్పులులేని విధంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు ఉమ్మడి కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపారాయుడు నగర్ లో శనివారం ప్రత్యేక వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పాపారాయుడు నగర్ కంటెస్టెడ్ ప్రధాన కార్యదర్శి ఉదయ్ రావు, స్వయంగా పాల్గొని, 638 ఉ 639 బూత్ లెవల్ ఆఫీసర్లు, కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతి అర్హుడి పేరు నమోదయ్యేలా అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉదయ్ రావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ వెరిఫికేషన్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. ఇంటింటికీ వస్తున్న బీఎల్ఓలకు సరైన వివరాలు, అవసరమైన పత్రాలు అందించి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ సూచనల మేరకు నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, ఓటరు జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా అధికారులు, పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషన్ రావు, కొండలరావు, రాజశేఖర్, కృష్ణారెడ్డి, కిషోర్ రావు, సంతోష్ రెడ్డి లతో పాటు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, బీఎల్ఓ లు, బీఎల్ఏలు



పాల్గొని వెరిఫికేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. ప్రజలందరూ ఓటరు జాబితా వెరిఫికేషన్‌ను నిర్లక్ష్యం చేయకుండా, తమ వివరాలను ఒకసారి పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని నిర్వాహకులు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వారు స్పష్టం చేశారు.

# ఫిరంగినాల కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- గొలుసు కట్టు చెరువులకు ప్రాణాదారం ఫిరంగి నాలా
- ఒకప్పుడు నాలుగు నియోజకవర్గాల్లో సాగు, త్రాగునీటినీ అందించిన ఘనత
- నేడు కబ్జాలకు గురై ధ్వంసమైన ఫిరంగి నాలా కాలువ
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు





**రాజేంద్రనగర్, జూలై 04 (ప్రజా జ్యోతి)** ఫిరంగినాల కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు డిమాండ్ చేశారు. శంషాబాద్ మండలంలోని ఫిరంగినాలను కబ్జాకోరుల నుంచి కాపాడాలన ఏ ఉద్దేశంతో షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదర్ గూడా, నర్కూడ గ్రామాల మీదుగా ప్రవహించే ఫిరంగినాలను జర్నలిస్టులతో పాటు పరిశీలించారు సంవత్సరాల తరబడి సాగు త్రాగు నీ అందించిన ఫిరంగినాల నేడు కబ్జాకోరులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల కబంధహస్తాల్లో చిక్కుకొని ధ్వంసం అయిపోయిందని ఉన్నారు. ఒకసారి ఈ ఫిరంగిని అలా చరిత్రను పరిశీలించినట్లయితే, నిజాం కాలం నాటి చారిత్రాత్మక ఫిరంగి నాలా (ఫిరంగి కాలువ) కాలగర్భంలో కలిసిపోతోందని. ఈ నాలా మొదటగా షాబాద్ మండలం చందన్‌వల్లి నుంచి ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు వరకు 85 కిలోమీటర్ల మేర.. సుమారు 45 గొలుసుకట్టు చెరువులను కలుపుతూ నిర్మించిన ఈ ప్రాచీన నీటిపారుదల వ్యవస్థ.. రియల్ ఎస్టేట్ కబ్జాలు, కాలుష్యంతో కనుమరుగవుతోంది. ఫిరంగి నాలా చరిత్ర – ప్రాముఖ్యత 1872లో అప్పటి నిజాం పాలకులు.. హైదరాబాద్‌కు తాగునీరందించే ఈసీ నది వరదలను మళ్లించి, పశ్చిమ, వాయవ్య దిశల్లోని గ్రామాలకు సాగు, తాగునీరు అందించడానికి దీన్ని నిర్మించారు. 48 మీటర్ల వెడల్పు, 85 కి.మీ. పొడవుతో, 81 తూములు, కల్వర్టులతో అద్భుతమైన ఇంజనీరింగ్ ప్రమాణాలతో దీన్ని రూపొందించారు. ముఖ్యంగా కబ్జాలు: శంషాబాద్ విమానాశ్రయం పరిసరాలు, ఆదిభట్ల, రావిర్యాల, మంగళ్‌పల్లి మీదుగా సాగే ఈ నాలా ఇరువైపులా భారీగా అక్రమ లేఅవుట్లు వెలిశాయి. 70 అడుగుల వెడల్పు ఉండాల్సిన నాలా.. కబ్జాల వల్ల కొన్ని చోట్ల 15–18 అడుగులకు కుంచించుకుపోయిందనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మురుగు కాలువగా మార్పు చెంది స్వచ్ఛమైన ఈసీ నది జలాలు ప్రవహించాల్సిన ఈ కాలువలో.. నేడు మురుగునీరు,ప్లాస్టిక్ వ్యర్థాలు చేరుతున్నాయి.నాలా పూడిక పేరుకుపోవడం, కబ్జాలకు గురికావడంతో వర్షాకాలంలో శంషాబాద్, పరిసర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు నీట మునుగుతున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా శంషాబాద్ చుట్టూ పక్కల ప్రాంతాలను కలుపుకొని 111 జీవో అమల్లో ఉంది కానీ దొడ్డి దారిన అనుమతులు తీసుకొని ఎన్నో వెంచర్లు ఎక్కడ వెలుస్తున్నాయి.ఇదే అదునుగా భావించే కొంతమంది వ్యక్తులు భారీ నిర్మాణాలు చేపట్టి ఎంతో చరిత్ర కలిగిన కాలువలను కనుమరుకు చేస్తున్నారు. ఫిరంగి నాలను ఎవరు కబ్జా చేసినా అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# తొలి సారి గా బీటీ పత్తి రకాన్ని విడుదల చేసిన వ్యవసాయ వర్సిటీ

- పత్తి రైతులకు భారీగా తగ్గనున్న విత్తన ఖర్చు
- ప్రతి యేటా విత్తనం కొనాల్సిన అవసరం లేదు
- మరో పదకొండు కొత్త రకాలకు ఆమోదం
- పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

**రాజేంద్రనగర్, జూలై 04 (ప్రజా జ్యోతి)** దక్షిణ భారత దేశంలోనే తొలిసారిగా బీటీ పత్తి రకం (ఔ+జుం దీ–28) అనే నూతన రకాన్ని కేంద్ర ప్రభుత్వానికి చెందిన కమిటీ ఆమోదం తెలిపిందని పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయ లో ఈ మధ్య నవీకరించిన కిద్వాయ్ కాటేజీ, రిసార్ట్స్ లో మీడియా సమావేశం నిర్వహించారు. దీనిలో విశ్వవిద్యాలయం వివిధ పంటలకి సంబధించి విడుదల చేసిన పన్నెండు కొత్త రకాల గురించి వివరాలు తెలియచేసారు. దక్షిణ భారత దేశంలోనే తొలిసారిగా బీటీ పత్తి రకం (ఔ+జుం దీ–28) అనే నూతన రకాన్ని కేంద్ర ప్రభుత్వానికి చెందిన కమిటీ ఆమోదం తెలిపిందని జానయ్య తెలిపారు. ఈ బీటీ పత్తి రకం దక్షిణాది రాష్ట్రాలలో సాగుకి మంచి అనుకూలమైనదని కేంద్ర కమిటీ నిర్ధారించిందని ఆయన పేర్కొన్నారు. బీటీ పత్తి విత్తన రంగంలో గత 20 ఏళ్ళుగా గా ప్రైవేటు సంస్థల ఆధిపత్యానికి విశ్వవిద్యాలయం రూపొందించిన ఈ కొత్త రకం తో కొంత అడ్డుకట్ట వేయవచ్చని ఆయన తెలిపారు. అదే విధం గా ఈ విత్తన రకం సాగు వల్ల ఎకరానికి సుమారు నాలుగు, ఐదు వేల రూపాయల విత్తనం పై పెట్టే ఖర్చు తగ్గుతుందని జానయ్య తెలిపారు. అంతే కాకుండా రైతులు తమ విత్తనాల్ని తామే మరలా విత్తుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు. అదే విధం గా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన వివిధ పంటలకి చెందిన మరో 11 నూతన రకాలకి కూడా రాష్ట్రస్థాయి కమిటీ ఇటీవల విడుదలకు ఆమోదం తెలిపిందని అల్దాస్ జానయ్య తెలిపారు.



ఆరు వరి రకాలు, మొక్క జొన్న, సోయా చిక్కుడు, కంది, పెసర, మినుము పంటలకి సంబధించిన ఒక్కొక్కటి ఆమోదం లభించిందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఈ కొత్త రకాలకు సంబధించిన విత్తనోత్పత్తి చేసి రైతులకి అందుబాటు లోకి తీసుకుని వస్తామని అల్దాస్ జానయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో వర్సిటీ పరిశోధనా సంచాలకులు డాక్టర్ మరాటీ బలరాం, ఈ ఈ పంట రకాల అభివృద్ధిలో పాలు పంచుకొన్న శాస్త్రవేత్తలు డా. ప్రశాంత్, డా. శ్రీధర్ సిద్ధి, డా. శ్రావణిలతో పాటు విశ్వవిద్యాలయ ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ్ కోసం సుప్రీంకు వెళ్తా

**హైదరాబాద్ :** ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేష్‌కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. జూబ్లీహిల్స్ ఆస్తుల వేలానికి సంబంధించి... యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఆమోదిస్తూ తీర్పు వెలువరించింది న్యాయస్థానం. బ్యాంక్ సర్ఫేసి చట్టం – 2002 కింద చేపట్టిన ఆస్తి వేలాన్ని సమర్థించింది. దీనిపై ట్విట్టర్ వేదికగా బండ్ల గణేష్ రియాక్ట్ అయ్యారు.బ్యాంక్ వాళ్లు తన ఆస్తిని అన్యాయంగా విక్రయించారని ఆరోపించారు బండ్ల గణేష్. 'అన్యాయంగా, లోపాయికారీ ఒప్పందంతో మార్కెట్ వాల్యూ కంటే చాలా తక్కువ ధరకే బ్యాంక్ అధికారులు నా ఆస్తిని సేల్ చేశారు. దీన్ని సవాల్ చేస్తూ 2022లో నేను కోర్టును ఆశ్రయించా. ఈ కేసులో కింది డీఆర్‌టీ (ఆఖీ)లో నాకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే, తాజాగా హైకోర్టులో నాకు వ్యతిరేకంగా తీర్పు వచ్చింది.అయినప్పటికీ నాకు భారత న్యాయ వ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉంది. అందుకే సుప్రీంకోర్టును ఆశ్రయించి, నిజాయతీగా నా హక్కుల ఆధారంగా న్యాయం సాధిస్తాననే అచంచలమైన విశ్వాసం నాకు ఉంది.' అంటూ రాసుకొచ్చారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోన్ రికవరీలో భాగంగా బండ్ల గణేశ్, ఆయన ఫ్యామిలీకి చెందిన హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని స్థిరాస్తిని విక్రయించింది. వేలం ద్వారా వచ్చిన సొమ్మును ఆస్తి యజమానులకు చెల్లించాలంటూ రుణ వసూళ్ల ట్రైబ్యునల్ (ఆఖీ) ఆర్డర్స్ ఇష్యూ చేసింది. వీటిని సవాల్ చేస్తూ... యూనియన్ బ్యాంక్ హైకోర్టులో పిటిషన్ ఫైల్ చేసింది. 2019లో ఆస్తిని స్వాధీనం చేసుకుని... 2022లో వేలం నిర్వహించగా రూ.8.51 కోట్లు వచ్చిందిన కోర్టుకు తెలిపింది బ్యాంక్.డీఆర్‌టీ ఉత్తర్వుల్లో లోపాలున్నాయని... రుణ గ్రహీత కంపెనీకి సంబంధించి దివాళా ప్రక్రియ ప్రారంభమైనంత మాత్రాన వ్యక్తిగత గ్యారెంటర్ల ఆస్తులపై మారటోరియం వర్తించదని బ్యాంక్ తరఫు లాయర్ వాదించారు. వేలాన్ని సవాల్ చేయడంతో పాటు బ్యాంక్‌పై వేసిన ఇతర పిటిషన్లను ఉప సంహరించుకోవడానికి బండ్ల గణేశ్

## 19 జిల్లాల్లో పత్తి విత్తనాలు ఫ్రీ

-మొదటిపేజీ తరువాయి



అధికారులు చెబుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం టీఎస్ఎస్‌వోసీఏ (సీడ్, ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ)లో ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. మొత్తం 19 సీడ్ సర్టిఫికేషన్ అధికారుల పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 7 నుంచి ఆగస్టు 12 వరకు అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అక్టోబర్‌లో రాతపరీక్ష ఉంటుంది. ఈ ఉద్యోగాల కోసం అభ్యర్థుల వయోపరిమితి 18–44 ఏళ్లు ఉండాలని నిర్ణయించారు. ఈ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకునేవారు ఐసీఏఆర్ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి అగ్రికల్చర్‌లో డిగ్రీ, సీడ్ టెక్నాలజీ, ప్లాంట్‌బ్రీడింగ్, అగ్రోనామి, ప్లాంట్ సైకాలజీలో పీజీ అగ్రికల్చర్ చదివి ఉండాలని టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌లో పేర్కొంది. టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు ఉన్నాయి.

# ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి కృషి

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- నార్సింగి సర్కిల్ మణికొండ, పుప్పాలగూడలో 2.95 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూలై 04 (ప్రజా జ్యోతి)** ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి కృషి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి సర్కిల్ మణికొండ, పుప్పాలగూడలో 2.95 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లను బలోపేతం చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత లోపాలు లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అభివృద్ధి పనుల కొరకు ఎన్ని నిధులైన ప్రభుత్వంతో చర్చించి తీసుకువస్తానన్నారు.నియోజకవర్గంలో ఇంకా మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అంచలంచలుగా పూర్తిచేసి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, నాయకులు జైపాల్ రెడ్డి, లక్ష్మీ ప్రవళిక కిరణ్, ఉషారాణి, అశోక్ యాదవ్, కొండ రాము, మున్సిపల్ అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద ఆశయాలే యువతకు దిక్సూచి

చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి



**చేవెళ్ల జూలై 04(ప్రజా జ్యోతి):** స్వామి వివేకానంద ఆశయాలు యువతకు దిక్సూచిగా నిలుస్తాయని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా శనివారం చేవెళ్ల పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "లేచి నిలబడండి.. మేల్కొనండి.. లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకండి" అనే స్వామి వివేకానంద సందేశాన్ని ప్రతి యువకుడు ఆచరణలో పెట్టాలని సూచించారు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవడంలో ఆయన బోధనలు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడం, యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగడం, సమాజంలో పరస్పర గౌరవం, ఐకమత్యం, సేవాభావంతో జీవించడం ద్వారా స్వామి వివేకానంద ఆశయాలను సాకారం చేయవచ్చన్నారు. 'మన ఊరు--మన బాధ్యత' అనే భావనతో ప్రతి పౌరుడు చేవెళ్ల అభివృద్ధిలో భాగస్వామి కావాలని, అందరూ సమష్టిగా కృషి చేస్తే చేవెళ్లను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ పాటి దామోదర్‌రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి,జూలై4.(ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి స్వామి వివేకానంద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బోయినపల్లి ప్లే గ్రౌండ్ వద్ద శనివారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, సాయుధ పోరాటం ద్వారానే దేశానికి స్వాతంత్ర్యం సాధ్యమని విశ్వసించి ఆంగ్లేయ పాలకులను గడగడలాడించిన మహావీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. చిన్న వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించి యువతకు స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడని పేర్కొన్నారు. అల్లూరి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో స్వామి వివేకానంద సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్ది భాస్కర్ రెడ్డి, కార్యదర్శి శశిరాజు యాదవ్, జ్ఞాన్ ప్రకాష్, వాసు గౌడ్, సాయిబాబా యాదవ్, సురేష్, యాదగిరి, జంపన రవి, బండి శ్రీను, ముకేశ్ యాదవ్, వరప్రసాద్, కృష్ణ, టెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామములో సాంస్కృతిక కార్యక్రమాలు

అలరించిన కూచిపూడి నృత్యం



**ఉప్పల్, జులై 4,(ప్రజా జ్యోతి):** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం జ్యోతి రెడ్డి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, జతిస్వరం, అదివో అల్లదిగో, పుష్పాంజలి, జయ జయ, బ్రహ్మాంజలి, బాల కానక మాయ, శివ శివ, కృష్ణ శబ్దం మొదలైన అంశాలను నందిని, స్ఫూర్తి, చందన, జశ్విత, హరిణి, ఆయుషి, అద్రిజా, తపస్విని, రిషిక, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా ముద్దంగుల తిరుపతి

-కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞలు తెలిపిన ముద్దంగుల తిరుపతి



**శేరిలింగంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా ముద్దంగుల తిరుపతి ని నియమించారు. ఈ సందర్భంగా ఆయన నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముద్దంగుల తిరుపతి మాట్లాడుతూ.... తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఎఐసిసి కమిటీ సభ్యులు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెరిపాటి జైపాల్ తో పాటు తన నియమాకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు,నాయకురాలకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు, నాయకురాలకు శ్రేయోభిలాషులందరికీ ముద్దంగుల తిరుపతి కృతజ్ఞతలు తెలియజేసారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు విలువలకు కట్టుబడి రంగారెడ్డి జిల్లా ప్రజల అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు ప్రజల ఆశీస్సులు పార్టీ శ్రేణుల సహకారంతో తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం.. స్వయంగా సిల్ట్ తొలగింపులో మాజీ కార్పొరేటర్ టీచర్స్ కాలనీ, వల్లభ్ నగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ముద్దం నర్సింహ యాదవ్ చొరవ



**బోయిన్‌పల్లి, జూలై 4.(ప్రజా జ్యోతి):** టీచర్స్ కాలనీ, వల్లభ్ నగర్ ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా డ్రైనేజీల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను మున్సిపల్ అధికారులు తొలగించకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ శనివారం సంఘటన స్థలానికి చేరుకుని స్వయంగా సిల్ట్ తొలగింపు పనులను చేపట్టి ప్రజలకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు స్పందించే వరకు ఎదురుచూడకుండా, అవసరమైతే ప్రజలతో కలిసి స్వయంగా పనిచేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. టీచర్స్ కాలనీ, వల్లభ్ నగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత మున్సిపల్ అధికారులను కోరారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం కల్పించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, డాక్టర్ సుధాకర్, పోచయ్య, రాజు గౌడ్, బుర్రి యాదగిరి, రమేష్, కాలనీవాసులు తుమ్మ చంద్రశేఖర్, అర్చన, మహేశ్వరి, అనిత, సందీప్, జాఫర్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# జోస్ అలుక్కాస్ 'సిగ్నేచర్ జ్యువెలరీ షో' ప్రారంభం




**హైదరాబాద్, జూలై 04 (ప్రజా జ్యోతి) :** జోస్ అలుక్కాస్ నగరంలోని చైతన్యపురి షోరూమ్‌లో జూలై 4 నుంచి 26 వరకు 'సిగ్నేచర్ జ్యువెలరీ షో'ను నిర్వహిస్తోందని ఆ సంస్థ ఎండీ పాల్ అలుక్కాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో అంతర్జాతీయ ప్రమాణాలతో ధ్రువీకరించబడిన సహజ వజ్రాభరణాలు, ప్రత్యేక బ్రైడల్ కలెక్షన్లు, ఆధునిక డిజైన్లు ప్రదర్శనతో పాటు విక్రయానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రదర్శన సందర్భంగా వజ్రాభరణాలపై 25 శాతం వరకు తగ్గింపు, కొనుగోలు చేసిన ప్రతి క్యారెట్‌కు 500 మిల్లీగ్రాముల బంగారు నాణెం ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ ఆఫర్ జూలై 9 వరకు వర్తిస్తుందని, అలాగే పాత 22 క్యారెట్ల బంగారు ఆభరణాలను 0 శాతం లాస్‌తో వజ్రాభరణాలుగా మార్పిడి చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు

# బోయిన్‌పల్లిలో ఘనంగా ప్రారంభమైన బీఎంఎస్ విటాలిటీ వెల్‌నెస్ సెంటర్



**బోయిన్‌పల్లి, జూలై04 (ప్రజాజ్యోతి):** బోయిన్‌పల్లి బాపుజి నగర్ సమీపంలోని స్టార్ బజార్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన బీఎంఎస్ విటాలిటీ వెల్‌నెస్ సెంటర్ను బీఎంఎస్ ఫౌండర్ అను చెల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, అనంతరం వెల్‌నెస్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రపంచంలోని అనేక దేశాల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా బరువు నియంత్రణ, శరీర దృఢత్వం, జీవనశైలి కారణంగా వచ్చే పలు సమస్యలను పరిష్కారంకి నిపుణుల మార్గదర్శకత్వంలో వెల్‌నెస్ ప్రోగ్రామ్‌లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో బీఎంఎస్ వెల్‌నెస్‌కు ఇప్పటికే సుమారు 60 బ్రాంచీలు ఉన్నాయని, ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత ఆరోగ్య లక్ష్యాలకు అనుగుణంగా కోచ్‌ల సహకారంతో సేవలు అందిస్తున్నామని తెలిపారు. వెల్‌నెస్ సేవలు, సభ్యత్వం లేదా ఇతర వివరాల కోసం ఆసక్తి గల వారు కల్పన -- 99666 54307, సఫలత -- 94418 67142 నంబర్లను సంప్రదించవచ్చని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వెల్‌నెస్ కోచ్‌లు, సభ్యులు, స్థానిక ప్రముఖులు, మహిళలు పాల్గొని నూతన కేంద్రం ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 80వ, వర్ధంతి వేడుకలు



**ఉప్పల్,జూలై 4,(ప్రజాజ్యోతి):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుపల్ సర్కిల్ పరిధిలో ఉప్పల్ బస్ డిపో ఎదురుగా తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి నీ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బాపురాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇరువురుమాట్లాడుతూ. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు తెలియజేస్తూ నిజాం నిరంకుశ పాలనకు, దోపిడీ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు దొడ్డి కొమురయ్య.ఆయన ఆశయాలు నేటికీ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. రైతుల సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె. లక్ష్మి, బి కే ఎం యు మండల కార్యదర్శి మహాలక్ష్మి, ఉ అధ్యక్షులు బి. ఐలయ్య, బీసీ సంఘం కార్యదర్శి నర్సమ్మ, సిపిఐ పార్టీ కౌన్సిల్ సభ్యులు రామతార, సరిత, అండాలు ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.


# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 80వ, వర్ధంతి వేడుకలు




**ఉప్పల్,జూలై 4,(ప్రజాజ్యోతి):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుపల్ సర్కిల్ పరిధిలో ఉప్పల్ బస్ డిపో ఎదురుగా తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి నీ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బాపురాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇరువురుమాట్లాడుతూ. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు తెలియజేస్తూ నిజాం నిరంకుశ పాలనకు, దోపిడీ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు దొడ్డి కొమురయ్య.ఆయన ఆశయాలు నేటికీ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. రైతుల సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె. లక్ష్మి, బి కే ఎం యు మండల కార్యదర్శి మహాలక్ష్మి, ఉ అధ్యక్షులు బి. ఐలయ్య, బీసీ సంఘం కార్యదర్శి నర్సమ్మ, సిపిఐ పార్టీ కౌన్సిల్ సభ్యులు రామతార, సరిత, అండాలు ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హులైన ఓటరుకు ఇన్యూమరేషన్ ఫారమ్ అందేలా చూడాలి

భారత ఎన్నికల సంఘం డిప్యూటీ సీఈవో జయ చంద్రారెడ్డి

బండ్లగూడ జాగిర్ లో ఇంటింటికి ఎన్యూమరేషన్ ఫారమ్ ల పంపిణీ పరిశీలించిన భారత ఎన్నికల సంఘం డిప్యూటీ సీఈవో జయ చంద్రారెడ్డి



**రాజేంద్రనగర్, జూలై 04 (ప్రజా జ్యోతి)** ప్రతి అర్హులైన ఓటరుకు ఇన్యూమరేషన్ ఫారమ్ అందేలా చూడాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ సీఈవో జయ చంద్రారెడ్డి ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బండ్లగూడ జాగిర్ లో జరుగుతున్న ఎన్యూమరేషన్ పంపిణీ ప్రక్రియను శనివారం భారత ఎన్నికల సంఘం డిప్యూటీ సీఈవో జయ చంద్రారెడ్డి స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు పేర్ల స్థాయిలో చేపడుతున్న చర్యలను పరిశీలించి, ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా వేగవంతంగా నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరగా పూర్తి చేయాలని జిహెచ్ఎంసి అధికారులకు సూచించారు అలాగే ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రంగా అలియాబాద్ డైమండ్ కేఫ్ హోటల్

రూ. 5000 జరిమాన విధించిన మున్సిపల్ అధికారులు



**శామీర్ పేట్, జూలై 04,(ప్రజాజ్యోతి)** అలియాబాద్ సెంటర్ లో ఉన్న డైమండ్ కేఫ్ హోటల్ పై అలియాబాద్ మున్సిపాలిటీ అధికారులు శనివారం తనిఖీలు చేపట్టారు. హోటల్ యాజమాన్యం ఆహార భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతో రూ. 5000 జరిమాన విధించినట్లు కమిషనర్ వెంకట్ రెడ్డి తెలిపారు. తనిఖీలలో పారిశుద్య నిబంధనలు పాటించకపోవడం, ఆహార పదార్థాల తయారీ,నిల్వ, పరిశుభ్రత ప్రమాణాల్లో లోపాలు గుర్తించడంతో హోటల్ యాజమాన్యానికి జరిమాన విధించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆహార వ్యాపార సంస్థలు తప్పనిసరిగా పారిశుద్య నిబంధనలను పాటించాలని కమిషనర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంగించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య త్యాగస్ఫూర్తి చిరస్మరణీయం

వర్ధంతి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ నివాళి



**బోయిన్‌పల్లి, జూలై 4 (ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ చెరువు కట్ట వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొని దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం దొడ్డి కొమరయ్య చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన చూపిన పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో దొడ్డి కొమరయ్య పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఎజాజ్, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, డివిజన్ కార్యదర్శి హరినాథ్, ఐలేష్, పోచయ్య, మక్కల సత్యనారాయణ, బాలరాజ్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, వాసు, ఖదీర్ భాయ్, షర్ఫు సోఫీ, రాజు గౌడ్, కృష్ణారెడ్డి, మోహన్, డాక్టర్ సుధాకర్, దుబాయ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు ఆర్థిక నిర్వహణపై అవగాహన సదస్సు

సైబర్ నేరగాళ్లు ఓటీపీలు, బ్యాంకు వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దు

డిజిటల్ లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలి

అనుమానం వస్తే బ్యాంకు, పోలీసులను సంప్రదించండి

బాలానగర్ ఏసిపి పింగిలి నరేష్ రెడ్డి





**కూకట్ పల్లి, జూలై 04 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి ఎన్ కెఎన్‌ఆర్ గార్డెన్స్ లో పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ఆర్థిక నిర్వహణపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. బాలానగర్ డీసీపీ రితీరాజ్ సూచన మేరకు కూకట్‌పల్లి సీఐ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, ఆర్థిక నిపుణుడు శ్రీధర్ రావు పాల్గొన్నారు. పోలీసు సిబ్బందికి స్మార్ట్ ఫైనాన్షియల్ ప్లానింగ్, పొదుపు, పెట్టుబడులు, ఆర్థిక మోసాల నివారణపై వారు అవగాహన కల్పించారు. జీతంలో కొంత భాగాన్ని తప్పనిసరిగా పొదుపు చేయాలని, అనవసర అప్పులు, అధిక వడ్డీలకు ఆశపడి మోసపోవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఓటీపీలు, బ్యాంకు వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని హెచ్చరించారు. డిజిటల్ లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలని, అనుమానం వస్తే వెంటనే బ్యాంకు లేదా పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ సదస్సులో కూకట్‌పల్లి, బాలానగర్, అల్లాపూర్ పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లు, డి ఐలు, ఎస్సై లు, బాలానగర్ డివిజన్ పోలీసులు, ట్రాఫిక్ విభాగం, ఏ ఆర్ ఫోర్స్ కు చెందిన 125 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి



**శామీర్ పేట్, జూలై 04,(ప్రజాజ్యోతి)** విద్యార్థులు, నిరుద్యోగులు గ్రంథాలయాలను వినియోగించుకుని విజ్ఞానం పెంపొందించు కోవాలని అలియాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కేశవరంకు చెందిన బలరాం చారి శనివారం విలువైన పుస్తకాలను అలియాబాద్ గ్రంథాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం అనేక మంది విద్యార్థులు, యువత సోషల్ మీడియా మత్తులో పడి విలువైన కాలాన్ని వృథా చేసుకోవడం బాధాకరమన్నారు. అదే సమయాన్ని గ్రంథాలయంలో గడపడం ద్వారా కొత్త విషయాలు, విజ్ఞానం పెంచుకోవచ్చన్నారు. గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాలు ఉన్నాయని, ఉద్యోగార్థులు వినియోగించుకోవాలని కోరారు. గ్రంథాలయానికి పుస్తకాలు అందించి సహకరించిన బలరాం చారిని ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప ప్రజానాయకుడు వంగవీటి మోహనరంగా

కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, జూలై 04 (ప్రజా జ్యోతి) :** మాజీ ఎమ్మెల్యే, ప్రజానాయకుడు వంగవీటి మోహనరంగా 79వ జయంతి సందర్భంగా శనివారం కేపీహెచ్‌బీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద ఘనంగా నిర్వహించిన జయంతి వేడుకలకు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మోహనరంగా ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. సమాజ సేవ, ధైర్యసాహసాలు, ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కూకట్ పల్లి ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, నాయకులు గంధం రాజు, రంగమోహన్, కరుణాకర్, భరత్, అరవింద్ రెడ్డి, కిలారు శ్రీనివాస్ బాబు, రాజేష్ గౌడ్, నళిని కాంత్, బాలరాజు, రాము, నవీన్, కామినేని వాసు, వనజ, సుజాత, వాణి, అరుణ్ స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని మోహనరంగా కి ఘన నివాళులు అర్పించారు.

# పేదల చిరకాల వాంఛ సొంతింటి కల

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేదల జీవితాల్లో వెలుగు**

**గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా**

**ఇంటి ఆడపడుచుకు శ్రీలత, సుజాత లకు సారే అందజేసిన సర్పంచ్ దయానంద్ గుప్తా**

**ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గూడూర్ సర్పంచ్,గ్రామస్తులు**

**కొత్తూర్ జులై 04 (ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల చిరకాల వాంఛ అయిన సొంతింటి కళ నెరవేరుతుండటం సంతోషంగా ఉందని గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు.శనివారం కొత్తూరు మండలంలోని గూడూర్ గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను సర్పంచ్ దయానంద్ గుప్తా తో కలిసి ఎల్లారం శేఖర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు.గూడూరు గ్రామాన్ని ఎమ్మెల్యే శంకర్ అన్న గుడిసెలు లేకుండా ఆర్సిసి బిల్డింగ్,ఇందిరమ్మ ఇండ్లతో సుందరంగా గ్రామాన్ని తీర్చి దిద్దుతాడని సర్పంచ్ దయానంద్ గుప్తా అన్నారు.గూడూరు గ్రామస్తుల తరఫున ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ దీపిక,గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్ధు గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ పద్మారావు,ఉపసర్పంచ్ మీసాల ఆరోగ్యం,వార్డ్ సభ్యులు గట్టు లక్ష్మీ చంద్రయ్య,శివప్రసాద్, దేవేందర్, శ్రీదేవి దయానంద్, స్వప్న సదానందం,మోడీ వినోద దర్శన్,అరవింద్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# సిద్ధాపూర్ లో డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలి

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**జీవో నెంబర్ 641 పై ఎమ్మెల్యే స్పందించాలి**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ**

**డంపింగ్ యార్డ్ అడ్డుకునేందుకు ఎల్ హెచ్ పి ఎస్ పూర్తిస్థాయి మద్దతు**

**ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్**

**సిద్ధాపూర్ లో బిఆర్ఎస్ మీడియా సమావేశం**

**కొత్తూర్ జులై 04 (ప్రజా జ్యోతి)** ఐటీ పార్క్ ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాల్సిన చోట డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తారా అంటూ షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రభుత్వం పై పైరయ్యారు. సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వం ఏ కో టౌన్షిప్ పేరుతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తూ జీవో నెంబర్ 641 విడుదల చేసిన నేపథ్యంలో బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో సిద్దాపూర్ గ్రామంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఈ మీడియా సమావేశానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత ప్రభుత్వం స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని సంకల్పించిందని అన్నారు. ఐటీ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సిన చోట డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే స్థానిక ప్రజలకు యువతకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఐరన్ పరిశ్రమలతో ఈ ప్రాంతం ఎంతో నష్టపోయిందని డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. భూముల ధరలు భారీగా పడిపోయే పరిస్థితి ఉంటుందన్నారు. జనావాసాల మధ్య డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ఏమాత్రం సబబు కాదన్నారు. ఫారెస్ట్ ఏరియాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆధ్యాత్మికత వెలిసిన ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ కొత్తూరుకు రానివ్వనని చెప్పిన ఎమ్మెల్యే 641 జీవో పై స్పందించాలని అన్నారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతంగా కొనసాగుతుంటే ఎమ్మెల్యే మోసపూరిత ప్రకటనలు చేసి నీరుగార్చారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ వంటావార్పు కార్యక్రమాలతో ముందుకు వెళుతుంటే బుడగ జంగాల వలె తయారై వండుక తింటా ఉన్నారని చులకన చేసి మాట్లాడారని అన్నారు. ప్రాణాలు పోతుంటే ఊరుకునేది లేదని అందర్నీ కలుపుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. పార్టీలకతీతంగా మాతో పాటు కలిసి వచ్చే ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతామని చెప్పారు. డంపింగ్ యార్డ్ ను అడ్డుకునేందుకు ఎంతటి వరకు అయినా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని, గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళ్లైన అడ్డుకొని తీరుతామని చెప్పారు.మీడియా సమావేశం అనంతరం వారు డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఈటా గణేష్,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్,వంకాయల నారాయణరెడ్డి,పిఎసిఎస్ మాజీ చైర్మన్ విట్టల్,బొజ్జ శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ జెట్ట కుమార్, మాజీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్,మాజీ ఎంపిటిసి వడ్డే బాలయ్య, బిఆర్ఎస్ యువజన విభాగం మాజీ మండల అధ్యక్షులు కడల శ్రీశైలం,గోపాల్ నాయక్,మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్,రెడ్యానాయక్,పాత్లావత్ లక్ష్మణ్ నాయక్,దామోదర్ రెడ్డి, దేశాల భీమయ్య,కళ్లెం నరసింహారెడ్డి,నరేందర్ రెడ్డి,సున్నాల గణేష్,రమేష్ నాయక్, బిచ్చా నాయక్, దయ్యాల శ్రీనివాస్, జంగయ్య యాదవ్, కుమ్మరిగూడెం పాండు, వడ్డే మహేష్, తదితరులు పాల్గొన్నారు.





# నేతాజీ నగర్ కాలనీ ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం

**గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల అపర్ణ సైబర్ జోన్ గేటెడ్ కమ్యూనిటీ వెనుక నల్లగండ్ల చెరువుకు సంబంధించిన 33 అడుగుల వెడల్పు వరద నీటి నాలా నేతాజీ నగర్ కాలనీకి ఆనుకుని నాలా నిర్మాణం జరుగుతుండటం తో కాలనీ ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చేసిన విజ్ఞప్తి మేరకు నేతాజీ నగర్ కాలని వాసులు తో కలిసి గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి నాలా నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ...తమ కాలనీ నుంచి అపర్ణ టవర్స్ వైపు ఉద్యోగాలు,విద్య, వ్యాపారాలు మరియు ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని, నాలా నిర్మాణం కారణంగా ప్రస్తుతం దారి పూర్తిగా మూసుకుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.ప్రజల రాకపోకలకు శాశ్వత పరిష్కారంగా నాలాపై బ్రిడ్జి నిర్మించాలని, అలాగే సమీపంలోని దుర్గామాత ఆలయానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాలా మార్గాన్ని కొంత దూరంగా మళ్లించాలని కోరారు. కాలనీ సమీపంలోని శ్మశానవాటికకు వెళ్లే మార్గం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడడంతో పాటు అత్యవసర సేవల వాహనాలు, అంబులెన్స్‌లు, అంత్యక్రియల కోసం వెళ్లే వాహనాలు సైతం సులభంగా రాకపోకలు సాగించే విధంగా సర్వీస్ రోడ్డు, బ్రిడ్జి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన మాజీ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సంబంధిత అధికారులతో చర్చించి కాలనీ ప్రజల సూచనలకు అనుగుణంగా బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు నిర్మాణంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నల్లగండ్ల చెరువుకు సంబంధించిన 33 అడుగుల వెడల్పు నాలా నిర్మాణంలో కాలనీ ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,సాధ్యమైనంత వరకు నాలా మార్గాన్ని కాలనీకి కొంత దూరంగా మళ్లించే అంశాన్ని అధికారులు సానుకూలంగా పరిశీలించాలని సూచించారు.అలాగే శ్మశానవాటికకు వెళ్లే మార్గం,కాలనీవాసుల నిత్య రాకపోకలు,అత్యవసర సేవల వాహనాల సంచారానికి ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

అనంతరం అక్కడే ఉన్న ఎస్ఎన్డీపీ ఏఈ ధీరజ్‌కు పలు సూచనలు చేస్తూ, నాలా నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయడంతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.కాలనీ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు రామచందర్ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, ఎస్ఎన్డీపీ ఏఈ ధీరజ్,కాలనీ వాసులు భవన్, బాలరాజు,కాలనీ పెద్దలు, మహిళలు, స్థానిక నేతలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులు అర్పించిన ప్రజా సంఘాలు



**తాండూరు జులై 4 ప్రజా జ్యోతి :-** పేదల పక్షాల నిలబడి హక్కుల సాధన కోసం పోరాడిన పోరాటయోధుడు దొడ్డి కొమరన్న నేటి తరానికి కూడా ఆదర్శనీయుడనే చెప్పారు.శనివారం రోజు తాండూరు పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్,కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, ఎస్సీ,ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య మాట్లాడుతూ వీరా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ప్రాణం పోసిన అమరజీవి దొడ్డి కొమురయ్యను స్మరించుకోవడం సంతోషకరమన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి పేద ప్రజలకు భూములు పంచి పెట్టిన మహనీయుడు దొడ్డి కొమురయ్య పేదల గుండెల్లో దేవుడి లాంటివారని చెప్పారు.నాటి భూస్వాములకు జమీందారులకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల పక్షాన ఉద్యమించి అమరుడైన విప్లవకారుడు దొడ్డి కొమరయ్యను అందరూ స్మరించుకోవాలని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం జగిత్యాల జిల్లా,కాటారం గ్రామానికి చెందిన సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన దొడ్డి కొమురయ్య అప్పటి నిజాం నవాబు రాక్షస పాలనలో,భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా దున్నేవానిదే భూమి అని గొంతు విప్పిన తొలి గళం అన్నారు. పోలీస్ ల లాఠీలకు, తుపాకీలకు భయపడకుండా నిలబడి తన ప్రాణాలు వదిలిన త్యాగసిలి అన్నారు. ఈ కార్యక్రమంలో సాదిక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు.బుగ్గప్ప, కురుమ సంఘం తాండూరు మండల అధ్యక్షుడు మారాటి నర్సిములు,పూజారి పాండు,కుర్మ సంఘం నాయకులు బాలప్ప నాయకులు రాజు,తదితరులు ఉన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో ఆర్డీఓ సమీక్ష

అర్హులైన ప్రతి ఓటరికి జాబితాలో చోటు కల్పించాలని ఆదేశం



**యాలాల (జూలై 04): ప్రజా జ్యోతి** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా తాండూర్ ఆర్డీఓ యాలాల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.అనంతరం యాలాల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమం అమలుపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ,ఇంటింటా సర్వే, ఫారాల పంపిణీ, ఓటర్ల నమోదు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంట ఎమ్మార్వో గాయత్రి,డిప్యూటీ తహసీల్దార్ కిరణ్,ఆర్ఐ శివచరణ్, సీనియర్ అసిస్టెంట్ నవీన బీఎల్వో భాగ్యలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేయవద్దు

-ఓటిపిలు చెప్పి మోసపోవద్దు

-అనుమానస్పద సంఘటనలు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

-డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలి

-విద్యార్థులు విద్యా క్రీడలు మంచి అలవాటు పై దృష్టి సారించాలి

ఎస్ఐ విఠల్



**బషీరాబాద్ జూలై 4 ప్రజా జ్యోతి** బాల్య వివాహాలకు పాల్పడవద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరికి ఓటిపిలు చెప్పి మోసపోవద్దని యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని బషీరాబాద్ ఎస్ఐ విఠల్ సూచించారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతటి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో శనివారం సురక్షమిత్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విఠల్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని అటువంటి వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్ మెసేజ్ ల ద్వారా ఓటిపిలు బ్యాంకు వివరాలు అడిగి మోసాలకు పాల్పడుతున్నారని ఎట్టి పరిస్థితిలో వ్యక్తిగత వివరాలు ఓటిపిలు ఇతరులకు పంచుకోవద్దని సూచించారు. అలాగే యువత డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్యా క్రీడలు మంచి అలవాటు పై దృష్టి సారించాలని ఏదైనా అనుమానస్పద సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, కానిస్టేబుల్ రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ.. విద్యార్థులకు పోలీసుల సూచనలు

యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి



**యాలాల,(జూలై 04): ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు యాలాల పోలీస్ స్టేషన్ సిబ్బంది,సురక్షా మిత్ర బృందం సభ్యులతో కలిసి యాలాల కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురక్షా మిత్ర బృంద సభ్యురాలు సరిత పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు సైబర్ భద్రత,సామాజిక బాధ్యతలు,మాదకద్రవ్యాల నివారణ,బాల్య వివాహాల దుష్పరిణామాలు,వృద్ధుల పట్ల గౌరవం,ట్రాఫిక్ నియమాల పాటింపు,పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసులు,పాటించాల్సిన జాగ్రత్తలు చేయాల్సిన, చేయకూడని విషయాలపై సమగ్ర అవగాహన కల్పించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా పాల్గొని పలు అంశాలపై అవగాహన పొందారు.

# వెస్ట్ వెంకటాపురంలో ఆరో రోజు ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగింపు



**అల్వాల్ జూలై 4 ప్రజా జ్యోతి** ఓటరు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఆరో రోజు వెస్ట్ వెంకటాపురం ప్రాంతంలో ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగింది. ఏరియా బీఎల్వోలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఓటరు వివరాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 193వ డివిజన్ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు వీనస్ మేరీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లావణ్య , డివిజన్ ఉపాధ్యక్షురాలు సుకన్య, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు నిర్మల పాల్గొని ప్రక్రియను పర్యవేక్షించారు. ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేలా బీఎల్వోలకు పలు సూచనలు చేశారు. ప్రతి అర్హులైన ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి, తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు

బీరప్ప గడ్డ డివిజన్(24) కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు ఆకిటి ఆగం రెడ్డి



**ఉప్పల్,జులై 4,(ప్రజా జ్యోతి):** బీరప్ప గడ్డ డివిజన్ (24) అధ్యక్షులుగా నాపై నమ్మకంతో విశ్వాసంతో బాధ్యతలను అప్పగించిన నియోజకవర్గ ఇన్చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ మరింత బాధ్యతగ, రేటింపు ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా నని అకిటి ఆగం రెడ్డి అన్నారు ఉప్పల్ నియోజకవర్గం, బీరప్ప గడ్డ డివిజన్ (24) అధ్యక్షునిగా నా పై నమ్మకం ఉంచి నా వెన్నుదండు ఉండి నను ముందుకు నడిపిస్తున్న మందుముల పరమేశ్వర్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశాను.నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అగ్రనాయకత్వానికి, నాకు ఎల్లప్పుడూ అండగా నిలిచే నాయకులకు, కార్యకర్తలకు, స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు. పార్టీ బలోపేతానికి, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి నా శాయశక్తులా కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ జెండాను మరింత ఎత్తుకు తీసుకెళ్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

# దొడ్డి కొమరయ్య త్యాగం చిరస్మరణీయం

- మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు డా. వైభవ్ రెడ్డి
- బిజెపి ఆధ్వర్యంలో ఘన నివాళులు



**చేవెళ్ల జూలై 04 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా శనివారం బీజేపీ చేవెళ్ల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వైభవ్‌రెడ్డి మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతుల హక్కులు, సామాజిక న్యాయం కోసం ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమరయ్య త్యాగం చిరస్మరణీయమని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకుని దేశం, సమాజం కోసం సేవ చేయాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జనరల్ సెక్రటరీ పత్తి సత్యనారాయణ, కౌన్సిలర్లు పేదోళ్ల దయాకర్, కరికే సత్యనారాయణ, చీర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పీసరి శ్రీకాంత్‌రెడ్డి, శివకుమార్ గౌడ్, నాగరాజు, మహేందర్, చంద్రశేఖర్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, చాకలి శ్రీనివాస్, మహేశ్వర్‌రెడ్డి, గణేష్, అక్షయ్, జైసింహ, పాగా వెంకటేష్, జగదీష్, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని దొడ్డి కొమరయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

# చదువుల్లో విద్యార్థులు మరింత బలపడాలి

ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నవీన్ రెడ్డి
ప్రజోపయోగ సేవల్ని మరింత విస్తృతం చేయాలి
సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి
ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**యాచారం, జులై 04 (ప్రజాజ్యోతి):** చదువుల్లో పేద విద్యార్థులు మరింత బలపడాలని ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాయిని నవీన్ రెడ్డి చెప్పారు. శనివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొండిగౌరెల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాయిని నవీన్ రెడ్డి, ఫౌండేషన్ చైర్ పర్సన్ నాయిని లహరి నవీన్ రెడ్డి బ్యాగులు పంపిణీ చేశారు. నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు మరింత ఉన్నతంగా చదివి చదువుల్లో రాణించాలని ఇందుకు ఫౌండేషన్ సహకారం వెన్నంటే ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల అభివృద్ధికి ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం మున్ముందు ఫౌండేషన్ మరెన్నో సేవా కార్యక్రమాలు అందిస్తుందని అన్నారు. సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలు అందించడం అభినందనీయమని సమాజాభివృద్ధికి దోహదపడే ప్రజోపయోగ సేవల్ని మరింత విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. ఉపసర్పంచ్ బడే కుమార్, వార్డు సభ్యులు, ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు.

# శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఎత్నిక్ హాల్ లో భరతనాట్యం, కూచిపూడి కథక్ నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.నిత్య మనందరం శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో రంగపూజ,పుష్పాంజలి, బొమ్మ బొమ్మ,ముద్దుగారేయశోద, గణేశా కౌతం, మామవతు సరస్వతి,మూషిక వాహన మొదలైన అంశాలను కళాకారులూ అన్వి,శ్రీనిక, తేజస్విని, ప్రియం,అనన్య, లక్ష్మీసహస్ర మొదలైన వారు ప్రదర్శించారు.జాతీయ మేధోపరమైన వైకల్యం ఉన్న వ్యక్తుల సాధికారత సంస్థ నుండి కళాకారులూ తేజస్విని,సాహితి,మనస్విని,శ్రీకరీ ,యజ్ఞేశ్ లు స్వాగతం కృష్ణ,నటరాజ స్తోత్రం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి ప్రాచి శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో తరణ, కృష్ణ కవిత,గణేష్ వందన, రాజ్ జోగ్ మొదలైన అంశాలను ప్రియాల్, దివ్యశ్రీ, ఆరోహి,సంజన,అధ్య,అద్వికా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# బడంగ్పేట్ శ్రీ చైతన్య- పర్యావరణం మన బాధ్యత




**శేరిలింగంపల్లి, జూలై 04 (ప్రజాజ్యోతి):** పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత ఈ లక్ష్యంతో బడంగ్పేట్ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి పర్యావరణ పరిరక్షించాలని, ప్లాస్టిక్ ఉపయోగాన్ని నిర్మూలించాలి.అనే విషయాల మీద విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మీర్పేట్ సి ఐ శోభన్ , మారుతి నగర్ ప్రెసిడెంట్ఏగిరిశెట్టి సైదులు పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, ప్రిన్సిపల్ కళ్యాణి విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన కాంపిటీషన్లో విజయం సాధించిన వారికి మెడల్స్, సర్టిఫికెట్స్ బహుమతులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ జిఎం వెంకట్ ,కోఆర్డినేటర్ రమేష్ ,డిన్. మల్లిఖార్జున్ ఏవో ఉపేంద్ర ,ప్రైమరీ ఇన్చార్జ్ శ్రావణి,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేత,శ్రీనివాస్, ఉపాధ్యాయ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్కు స్థలాన్ని సంరక్షించిన హైడ్రా!




**మేడ్చల్, జూలై 4 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మేడ్చల్ డివిజన్లో హైడ్రా అధికారులు సుమారు 6 కోట్ల విలువచేసే ఓ పార్కు స్థలానికి ఫెన్సింగ్ వేసి కాపాడారు. శనివారం మేడ్చల్ డివిజన్ పరిధి చెక్పోస్టులో ఉన్నటువంటి శ్రీ సాయి నిలయం వెంచర్ లోని 2వేల గజాలు ఉన్నటువంటి పార్కు స్థలాన్ని కాపాడాలని హాయ్ శ్రీ నిలయం కాలనీ వాసులు హైడ్రా సంస్థకు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. హైడ్రా సీఐ బాలగోపాల్ అలాగే హైడ్రా బృందం సుమారు వెంచర్లోని ఆరు కోట్ల విలువైన పార్కు స్థలాన్ని సంరక్షించి ఫెన్సింగ్ వేశారు. దీంతో ఆ కాలనీ అధ్యక్షుడు నరసింహులు, ఉపాధ్యక్షుడు భాస్కర్ రాజు అలాగే కాలిని ప్రజలు హైడ్రా అధికారులపై ప్రశంసల జల్లులు కురిపించారు. అంతేకాక వెంచర్ డెవలపర్స్ ప్లాట్లు అమ్మేటప్పుడు గేటెడ్ కమ్యూనిటీ అని చెప్పి, అన్ని సదుపాయాలు ఉన్నాయని మోసం చేశారని సాయి శ్రీ నిలయం కమ్యూనిటీ అధ్యక్షుడు తెలిపారు. వెంచర్ నిర్మాణ సమయంలో వెంచర్ యాజమాన్యం మౌలిక వసతులు డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయకుండానే అమ్మకాలు జరిపిందని తమ సొంత డబ్బులతో 15 లక్షల రూపాయలు వ్యయం చేసి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్నామని అటు మున్సిపాలిటీ కానీ అధికారులకు ఎన్నో మాటలు మౌలిక వసతుల విషయంలో ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ జూలై 4 ప్రజా జ్యోతి** ఓటరు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. రామ్‌నగర్, గోల్నాక, స్టేషన్ బస్తీ, జె.జె. నగర్ ప్రాంతాల్లో బీఎల్ఏలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఫారాల పంపిణీ తీరును పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హులైన ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం చేరేలా అధికారులు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియకు సహకరించి, అవసరమైన వివరాలను సక్రమంగా అందించి తమ ఓటరు నమోదు వివరాలను సరిచేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఎల్ఏలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృషాంక్ వ్యాఖ్యలపై భానుక మల్లికార్జున్ తీవ్ర ఆగ్రహం

అసత్య ఆరోపణలపై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిక



**బోయిన్ పల్లి,జూలై 4.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్‌పై బీఆర్ఎస్ నేత కృషాంక్ చేసిన వ్యాఖ్యలను కంటోన్మెంట్ బీజేపీ నాయకుడు భానుక మల్లికార్జున్ తీవ్రంగా ఖండించారు. రత్నా సొసైటీ లేఔట్‌కు సంబంధించిన అంశం ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉన్నప్పటికీ, పూర్తి అవగాహన లేకుండా కృషాంక్ వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు.తమపై చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని, వాటిపై కృషాంక్‌పై పరువు నష్టం దావా వేస్తామని ఆయన హెచ్చరించారు. ఇటీవల బీజేపీ నుంచి బహిష్కరణకు గురైన ఓ నాయకుడి సూచనల మేరకే కృషాంక్ మాట్లాడుతున్నట్లు కనిపిస్తోందని విమర్శించారు.నామినేటెడ్ సభ్యురాలిగా భానుక నర్మద అనర్హురాలని చెప్పడం చట్టపరంగా, రాజకీయపరంగా ఎంతవరకు సమంజసమో కృషాంక్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. నర్మద రాజీనామా చేస్తే ఎన్నికలు ఎలా వస్తాయో కూడా ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం తమ కుటుంబం నిరంతరం ప్రజాసేవలో ఉందని, వ్యక్తిగత కక్షతో చేస్తున్న విమర్శలు తగవని భానుక మల్లికార్జున్ అన్నారు.కంటోన్మెంట్ వ్యవస్థ, చట్టాలు, రాజకీయాలపై పూర్తి అవగాహనతోనే ప్రజాప్రతినిధులపై వ్యాఖ్యలు చేయాలని ఆయన సూచించారు.

# దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**బోయినపల్లి, జూలై 4.(ప్రజా జ్యోతి):** అంజయ్యనగర్‌లో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను భావితరాలకు చాటిచెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ దేవళ్లపల్లి శ్రీనివాస్, డి. మల్లేష్, కంకరాజ్ యాదవ్, సంతోష్ సాయిలు, ఐలేష్ కుర్మ, లింగం కుర్మ తదితరులు పాల్గొని దొడ్డి కొమురయ్యకు నివాళులర్పించారు.

# భార్యను హత్య చేసి పరారైన భర్త అరెస్ట్





**ఉప్పల్,జూలై 4,(ప్రజా జ్యోతి):** భార్య ప్రవర్తనపై అనుమానం ఓ కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేసింది. తార్నాకలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న భార్యను భర్త హత్య చేసిన ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలుకానగర్ ఆదర్శనగర్‌లో చోటుచేసుకుంది. హత్య అనంతరం పరారైన నిందితుడిని పోలీసులు చిక్కడపల్లిలో అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన సురేష్ (41),హైదరాబాద్ రాంనగర్‌కు చెందిన జెస్సికా (38)ను 2015లో వివాహం చేసుకున్నాడు. సఫిల్‌గూడలో క్యాబ్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న సురేష్, తార్నాకలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న జెస్సికాతో కలిసి చిలుకానగర్ ఆదర్శనగర్‌లో నివాసముంటున్నారు. వీరికి తొమ్మిదేళ్ల కుమార్తె ఉంది. గత పది రోజులుగా ఆ చిన్నారి, నానమ్మ, బాబాయ్ నివాసం ఉండే బోడుప్పల్ బాలాజీ నగర్ లో ఉంటున్నట్లు తెలుస్తుంది . భార్య శీలం పై అనుమానం పెంచుకున్న సురేష్, తరచూ జెస్సికాతో గొడవపడేవాడని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం మరోసారి ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరగగా, ఆవేశానికి లోనైన సురేష్ ఇంట్లో ఉన్న పదునైన కత్తితో జెస్సికాపై దాడి చేసి హత్య చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. శనివారం ఉదయం సమాచారం అందుకున్న ఉప్పల్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్‌తో ఆధారాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఘటన స్థలాన్ని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి పరిశీలించి దర్యాప్తుపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇదిలా ఉండగా, పరారీలో ఉన్న నిందితుడు సురేష్‌ను పోలీసులు చిక్కడపల్లిలో అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజలకు మెరుగైన పరిపాలన సేవలు అందించడమే లక్ష్యం

ఎంసి పల్లి మున్సిపాలిటీ ఛైర్మన్ జాం రవి
మున్సిపల్ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం పరిశీలన



**శామీర్ పేట్, జూలై 04,(ప్రజాజ్యోతి)** ప్రజలకు మెరుగైన పరిపాలన సేవలు అందించేందుకు మున్సిపాలిటీ నూతన కార్యాలయ భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్ జాం రవి అన్నారు. శనివారం మూడుచింతలపల్లి తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఎమ్మార్వో మహ్మద్ గులాం ఇద్రిస్ తో కలిసి మున్సిపాలిటీ నూతన భవనం నిర్మించేందుకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కార్యాలయ నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేయాలనీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్, మున్సిపాలిటీ కమిషనర్ వెంకట గోపాల్, డీఈఈ స్ఫూర్తి, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# జూలై 13న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**జిల్లాలోని అన్ని పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాల్లో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలి**

**రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి**

**శివరాంపల్లి లోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం**

**రాజేంద్రనగర్, జూలై 04 (ప్రజా జ్యోతి)** జూలై 13న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణ కుమారి రంగారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం శివరాంపల్లిలో సమావేశ మందిరంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణ కుమారి అధ్యక్షతన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహణపై సమీక్ష సమావేశం, మరియు ఆర్‌బీఎస్‌కే బృందాలు, డీఈఐసీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. స్వర్ణ కుమారి మాట్లాడుతూ, 2026 జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విజయవంతంగా నిర్వహించేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. 1సంవత్సరం నుండి19 వయస్సు గల పిల్లలందరికీ ఆల్బెండాజోల్ మాత్రలు అందేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్‌బీఎస్‌కే బృందాలు, డీఈఐసీ సిబ్బంది క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేసి కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేయాలని, మందుల పంపిణీ, నమోదు, నివేదికల సమర్పణను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. పిల్లల్లో నులిపురుగుల నివారణ వల్ల కలిగే



ఆరోగ్య ప్రయోజనాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బందికి విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే జిల్లా నోడల్ అధికారి డా. షీబా హయాత్ పాల్గొని జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం అమలు విధానం, ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ విధానం, జాగ్రత్తలు, నివేదికల నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ అందించారు. ఈ సమావేశంలో ఆర్‌బీఎస్‌కే వైద్య బృందాలు, డీఈఐసీ సిబ్బంది, జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు మరియు సంబంధిత కార్యక్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ?

# వక్ఫ్ బోర్డు సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ

**అల్వాల్ జూలై 4 ప్రజా జ్యోతి** అల్వాల్ మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజలను ఎన్నో రోజులుగా ఇబ్బందులకు గురిచేస్తున్న వక్ఫ్ బోర్డు సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు ఆయన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఆజారుద్దీన్‌ను, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓ శ్రీ ఆసుదుల్లాను కలిసి సమస్య తీవ్రతను వివరించి తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2024లో పొరపాటున మల్కాజ్‌గిరి పరిధిలోని కొన్ని సర్వే నంబర్లు 22–ఏ నిషేధిత జాబితాలో నమోదవడంతో న్యూ విద్యానగర్, ఓల్డ్ నేరేడ్మెట్, రాంబ్రహ్మనగర్, దేవీనగర్, దేవీనగర్ ఎక్స్‌టెన్షన్, సైనిక్ నగర్, సీతారాం నగర్, కృష్ణా నగర్ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న వేలాది కుటుంబాలు ఆస్తుల కొనుగోలు, విక్రయాలు,




రిజిస్ట్రేషన్ల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మంత్రి, వక్ఫ్ బోర్డు సీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ గెజెట్ రికార్డులు, హైకోర్టు తీర్పు ఆధారంగా సంబంధిత సర్వే నంబర్లు మల్కాజ్‌గిరికి కాకుండా మల్లాపూర్ గ్రామానికి చెందినవని ఎమ్మెల్యే వివరించారు. దీనిపై మంత్రి శ్రీ ఆజారుద్దీన్, వక్ఫ్ బోర్డు సీఈఓ శ్రీ ఆసుదుల్లా సానుకూలంగా స్పందించి, పొరపాటున నమోదైన సర్వే నంబర్లను 22–ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు అత్యవసర చర్యలు చేపడతామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను కూడా ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తుర్కపల్లి వక్ఫ్ బోర్డు స్థలంలో ఆధునిక సౌకర్యాలతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ (షాదీఖానా) నిర్మించాలని, అలాగే సుమారు 300 సంవత్సరాల చరిత్ర కలిగిన కౌకూర్ మస్తాన్ బాబా దర్గాను ఆధునికీకరించి అభివృద్ధి చేయడంతో పాటు హెరిటేజ్ హోదా కల్పించాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు మైనార్టీ వర్గాల సంక్షేమం, మల్కాజ్‌గిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించేలా కృషి కొనసాగిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కుక్కల క్రాంతి ముదిరాజ్

**పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ**

**కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన క్రాంతి ముదిరాజ**

**కూకట్ పల్లి, జూలై 04 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కుక్కల క్రాంతి ముదిరాజ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ సంఘం చైర్మన్ బండి రమేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి ముదిరాజ్ మాట్లాడుతూ, ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తనకు బాధ్యతలు అప్పగించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఈ పదవిని కేవలం హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావిస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన బండి రమేష్ నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయనని, ఆయన మార్గదర్శకత్వంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ డివిజన్‌లో ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వ నమోదు, ఇంటింటి ప్రచారం, ప్రజా సమస్యలపై ఉద్యమాలు, యువత, మహిళలను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించే కార్యక్రమాలతో ఫతేనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యాచరణ రూపొందిస్తామని ఆయన వెల్లడించారు. పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేస్తే కాంగ్రెస్ విజయపథంలో ముందుకు సాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో



ప్రోటోకాల్ కన్వీనర్ సూరజ్ తివారీ, నర్సింగ్ రావు, కుమార్ స్వామి, వరలస్వామి, మద్దూరి రాము, మద్దూరి కిరణ్, చిటకోరు నరి, అమీద్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని క్రాంతి ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఫతేనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో కుక్కల క్రాంతి ముదిరాజ్ సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడగా, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

## కార్ల పేరుతో భారీ మోసం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి మోసం వెలుగుచూసింది. సెకండ్ హ్యాండ్ కార్ల వ్యాపారంలో అధిక లాభాలు చేకూరుస్తామని నమ్మించి, ఓ దంపతులు పలువురి నుంచి సుమారు రూ.1.58 కోట్లు వసూలు చేసి మోసానికి పాల్పడ్డారు. కార్స్24 (అంఖీూ24) ప్రతినిధులుగా చలామణి అవుతూ ఈ ఘరానా మోసానికి తెరలేపిన నిందితులపై హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుల్లో ఒకరైన రయీస్ అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ ఉదంతం బయటపడింది. నిందితుడైన వాజిద్ అహ్మద్ ఖాన్ తనకు వ్యక్తిగతంగా పరిచయమని, గత నవంబర్‌లో తనను సంప్రదించాడని రయీస్ తెలిపారు. కార్స్24 సంస్థ ద్వారా పాత కార్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిని అధిక లాభాలకు విక్రయించవచ్చని, అయితే తన వద్ద సరిపడా పెట్టుబడి లేదని వాజిద్ నమ్మబలికాడు. పెట్టుబడికి పూర్తి భద్రతతో పాటు ఆకర్షణీయమైన లాభాలు వస్తాయని వాజిద్ ఇచ్చిన హామీని నమ్మిన రయీస్, సుమారు రూ.58 లక్షలు పెట్టుబడిగా పెట్టారు. ఈ మొత్తాన్ని వాజిద్‌తో పాటు అతని భార్యకు చెందిన బ్యాంకు ఖాతాలకు వివిధ విడతల్లో బదిలీ చేసినట్లు రయీస్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రయీస్‌తో పాటు అతని స్నేహితులు, ఇతర పరిచయస్తుల నుంచి కూడా నిందితులు ఇదే పద్ధతిలో భారీగా పెట్టుబడులు సేకరించారు. బాధితులందరి నుంచి వసూలు చేసిన మొత్తం రూ.1.58 కోట్లు దాటినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద చీటింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## న్యాయ్ కోసం సుప్రీం?కు వెళ్తా

**హైదరాబాద్ :** ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేష్‌కు తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. జూబ్లీహిల్స్ ఆస్తుల వేలానికి సంబంధించి... యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఆమోదిస్తూ తీర్పు వెలువరించింది న్యాయస్థానం. బ్యాంక్ సర్ఫేసి చట్టం – 2002 కింద చేపట్టిన ఆస్తి వేలాన్ని సమర్థించింది. దీనిపై ట్విట్టర్ వేదికగా బండ్ల గణేష్ రియాక్ట్ అయ్యారు. బ్యాంక్ వాళ్లు తన ఆస్తిని అన్యాయంగా విక్రయించారని ఆరోపించారు బండ్ల గణేష్. 'అన్యాయంగా, లోపాయికారీ ఒప్పందంతో మార్కెట్ వాల్యూ కంటే చాలా తక్కువ ధరకే బ్యాంక్ అధికారులు నా ఆస్తిని సేల్ చేశారు. దీన్ని సవాల్ చేస్తూ 2022లో నేను కోర్టును ఆశ్రయించా. ఈ కేసులో కింది డీఆర్‌టీ (ఆఖీ)లో నాకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే, తాజాగా హైకోర్టులో నాకు వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. అయినప్పటికీ నాకు భారత న్యాయ వ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉంది. అందుకే సుప్రీంకోర్టును ఆశ్రయించి, నిజాయతీగా నా హక్కుల ఆధారంగా న్యాయం సాధిస్తాననే అచంచలమైన విశ్వాసం నాకు ఉంది.' అంటూ రాసుకొచ్చారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోన్ రికవరీలో భాగంగా బండ్ల గణేశ్, ఆయన ఫ్యామిలీకి చెందిన హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని స్థిరాస్తిని విక్రయించింది. వేలం ద్వారా వచ్చిన సొమ్మును ఆస్తి యజమానులకు చెల్లించాలంటూ రుణ వసూళ్ల ట్రైబ్యునల్ (ఆఖీ) ఆర్డర్స్ ఇష్యూ చేసింది. వీటిని సవాల్ చేస్తూ... యూనియన్ బ్యాంక్ హైకోర్టులో పిటిషన్ ఫైల్ చేసింది. 2019లో ఆస్తిని స్వాధీనం చేసుకుని... 2022లో వేలం నిర్వహించగా రూ.8.51 కోట్లు వచ్చిందని కోర్టుకు తెలిపింది బ్యాంక్. డీఆర్‌టీ ఉత్తర్వుల్లో లోపాలున్నాయని... రుణ గ్రహీత కంపెనీకి

# వివేకానంద ఆశయాలతో ముందుకు సాగాలి

**బీజేపీ నేతలు అనంత్ రెడ్డి, డా. వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల జూలై 04(ప్రజా జ్యోతి):** స్వామి వివేకానంద ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా శనివారం బీజేపీ చేవెళ్ల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వైభవ్‌రెడ్డి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. దేశభక్తి, సేవాభావం, ఆత్మవిశ్వాసంతో యువత ముందుకు సాగాలని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని కోరారు. సమాజాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జనరల్ సెక్రటరీ పత్తి సత్యనారాయణ, కౌన్సిలర్లు పేదోళ్ల దయాకర్, కరికే సత్యనారాయణ, చీర శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పీసరి శ్రీకాంత్‌రెడ్డి, శివకుమార్ గౌడ్, నాగరాజు, మహేందర్, చంద్రశేఖర్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, చాకలి శ్రీనివాస్, మహేశ్వర్‌రెడ్డి, గణేష్, అక్షయ్, జైసింహ, పాగా వెంకటేష్, జగదీష్, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మండల కుమ్మర సంఘం అధ్యక్షుడిగా కుమ్మర వెంకటేశం...



**శంకర్ పల్లి, జూలై 4( ప్రజా జ్యోతి)** శంకర్పల్లి మున్సిపల్ లోని మల్లికార్జున ఫంక్షన్ హాల్లో మండల కుమ్మర కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. మండల కుమ్మర సంఘం అధ్యక్షుడిగా శంకర్పల్లి మున్సిపల్ కు చెందిన పత్తేపురం కుమ్మర వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్న సంఘ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా కుమ్మర సంఘం అభివృద్ధికి మరింత కృషి చేస్తానని మరియు కుమ్మర కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా సాయికుమార్, ఉపాధ్యక్షులుగా పాండు, బాలరాజ్,లక్ష్మణ్, కోశాధికారిగా పాండు, ప్రచార కార్యదర్శులుగా రాజు, వాసు, కార్యదర్శులుగా ఆంజనేయులు, పరమేష్,ముత్యాలు, గౌరవాధ్యక్షులుగా నారాయణ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. మండల కుమ్మర సంఘం యూత్ అధ్యక్షుడిగా వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా రాజు ఎంపికయ్యారు,ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కుమార్, వెంకటేష్,రఘు, వెంకటేశం,మహేష్ తదితరులు ఉన్నారు.

# పడాల వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

**ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**దశదినకర్మ, యాదమ్మ ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**చేవెళ్ల జూలై 04(ప్రజా జ్యోతి):** ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు పడాల వెంకటస్వామి సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. పడాల వెంకటస్వామి దశదినకర్మ, ఆయన సతీమణి మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ పడాల యాదమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఆదివారం పాల్గొని వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాసేవనే పరమ ధర్మంగా భావించి జీవితాంతం ప్రజల సంక్షేమం కోసం పడాల వెంకటస్వామి అంకితభావంతో పనిచేశారని అన్నారు. రాజకీయాల్లో నిబద్ధత, నిజాయితీ, సేవాభావం, విలువలకు ప్రతీకగా నిలిచి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కారం కోసం కృషి చేసిన నాయకుడిగా ఆయన గుర్తుండిపోతారని పేర్కొన్నారు. ఎంతో మంది యువ నాయకులకు మార్గదర్శకుడిగా నిలిచిన పడాల వెంకటస్వామి సేవలను చేవెళ్ల ప్రజలు ఎన్నటికీ మరువలేరని ఎమ్మెల్యే అన్నారు. మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ పడాల యాదమ్మ కూడా మానవీయత, సేవాభావంతో ప్రజలకు విశేష సేవలందించి అందరి అభిమానాన్ని పొందారని చెప్పారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవ మార్గంలో ముందుకు సాగడమే వారికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పడాల వెంకటస్వామి, యాదమ్మ పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటె శ్రీశైలం**

**లబ్ధిదారునికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత**

**అర్హులంతా సంక్షేమ పథకాల లబ్ధి పొందాలి**



**యాచారం, జులై 04 (ప్రజాజ్యోతి):** అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మేలు జరుగుతుందని పేదల ఆరోగ్య సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోటె శ్రీశైలం చెప్పారు. అయ్యవారిగూడలో కొప్పు రామకృష్ణ అనారోగ్యంతో ఉంటూ వైద్య ఖర్చులకోసం సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆయనకు రూ. 32వేల చెక్కు మంజూరవగా లబ్ధిదారునికి శ్రీశైలం.. జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ యాదవ్ ఇతర నాయకులతో కలిసి అందజేశారు. ప్రమాదాలకు, అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో వైద్యం చేయించుకోలేని నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత బాసటగా నిలుస్తోందని శ్రీశైలం చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులంతా సంక్షేమ పథకాల లబ్ధి పొందాలన్నదే కాంగ్రెస్ ధ్యేయం అన్నారు. గ్రామ శాఖ అధ్యక్షులు నక్క లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ లు నక్క మహేందర్, కొప్పు వెంకట స్వామి, నాయకులు చీర శేఖర్, సామ రాములు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల జోన్ ఫామ్‌హౌస్‌లకు కొత్త భద్రతా మార్గదర్శకాలు

750కుపైగా ఫామ్‌హౌస్, రిసార్ట్ నిర్వాహకులతో కమిషనర్ డా. తరుణ్ జోషి సమావేశం
సురక్షిత అతిథి యాప్‌తో అతిథుల డిజిటల్ నమోదు ప్రారంభం
రేవ్ పార్టీలు, డ్రగ్స్, హుక్కా, జూదంపై కఠిన హెచ్చరికలు
సీసీటీవీ నిఘా, 30 రోజుల ఫుటేజ్ భద్రపరచడం తప్పనిసరి
మైనర్ల ప్రవేశానికి తల్లిదండ్రుల సమక్షమే అనుమతి
ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయి
నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు
సందర్శకుల భద్రతే లక్ష్యం పోలీసులతో సమన్వయం కావాలి కమిషనర్





**మొయినాబాద్, జూలై 4 (ప్రజా జ్యోతి)** ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వుడ్‌ల్యాండ్స్ రిసార్ట్స్‌లో శనివారం ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ అధ్యక్షతన చేవెళ్ల జోన్ పరిధిలోని మొయినాబాద్, శంషాబాద్, చేవెళ్ల, షాబాద్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని 750కు పైగా ఫామ్‌హౌస్‌లు, రిసార్ట్స్, కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌ల యజమానులు, నిర్వాహకులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫామ్‌హౌస్‌లు, రిసార్ట్స్, కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లలో చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, చట్టపరమైన నిబంధనలను కమిషనర్ సమగ్రంగా వివరించారు. ప్రతి సంస్థలో నాణ్యమైన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, కనీసం 30 రోజుల ఫుటేజ్‌ను భద్రపరచాలని, అవసరమైనప్పుడు పోలీసులకు అందించాలని సూచించారు.
ప్రతి అతిథి పూర్తి వివరాలను నమోదు చేసి, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఐడీ ప్రూఫ్‌ను తప్పనిసరిగా సేకరించాలని, ఆన్‌లైన్ గెస్ట్ రిజిస్ట్రేషన్ విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. అతిథుల వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసేందుకు సురక్షిత అతిథి యాప్‌ను ప్రారంభించి, ప్రతి నిర్వాహకుడు దీనిని వినియోగించాలని సూచించారు. తల్లిదండ్రులు లేదా చట్టబద్ధ సంరక్షకులు లేకుండా మైనర్లకు ప్రవేశం కల్పించరాదని, కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన అన్ని అనుమతులు ముందుగానే తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. రేవ్ పార్టీలు, డ్రగ్స్ పార్టీలు, హుక్కా పార్టీలు, జూదం, చట్టవిరుద్ధ వేడుకలు, మానవ అక్రమ రవాణా వంటి కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని హెచ్చరించారు. ఈగిల్ ఫోర్స్, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, స్థానిక ఎస్‌హెచ్‌ఓలు, సెక్టార్ ఎస్ఐలు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫామ్‌హౌస్‌లు, కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌ల యజమానులు పోలీసులతో సమన్వయంతో పనిచేస్తూ తమ ప్రాంగణాలను నేరరహితంగా, సందర్శకులకు సురక్షితంగా నిర్వహించాలని కమిషనర్ డా. తరుణ్ జోషి పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్, చేవెళ్ల ఏసీపీ బి. కిషన్, మొయినాబాద్, చేవెళ్ల, షాబాద్, షంషాబాద్ ఎస్‌హెచ్‌ఓలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఫామ్‌హౌస్‌లు, కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌ల యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించడమే 'ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం'

తలకొండపల్లిలో ఘనంగా ప్రారంభమైన ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం
ఈనెల 12వ తేదీ వరకు కొనసాగనున్న కంటి వైద్య శిబిర సేవలు
గ్రామీణ ప్రజలందరూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని,కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోండి.
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**తలకొండపల్లి,జూలై04 (ప్రజాజ్యోతి)** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను ఉచితంగా అందించడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి ఫంక్షన్ హాల్‌లో శనివారం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదవ మెగా ఉచిత కంటి వైద్య శిబిర ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..
"ఐక్యత ఆరోగ్య భరోసా" కార్యక్రమంలో భాగంగా గత రెండేళ్లుగా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో నాలుగు మెగా ఉచిత కంటి వైద్య శిబిరాలను మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులైన శంకర నేత్రాలయ చెన్నై వారి సంయుక్త భాగస్వామ్యంలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తలకొండపల్లి మండల కేంద్రంలో ఐదవ శిబిరాన్ని పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొంటూ,కంటి చూపు భగవంతుడు ప్రసాదించిన అమూల్యమైన వరమని,చిన్నచిన్న కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.అందుకే ప్రతి ఒక్కరూ ముందస్తుగా కంటి పరీక్షలు చేయించుకుని ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు,ఉచిత కంటి అద్దాల పంపిణీతో పాటు,కంటి శుక్లాలు (క్యాటరాక్ట్) ఉన్న వారికి శిబిరం వద్ద ఏర్పాటు చేసిన మొబైల్ సర్జికల్ యూనిట్‌లో పూర్తిగా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇప్పటి వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగు ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా 569 మంది నిరుపేద కుటుంబాలకు చెందన పేషెంట్లకు ఉచిత కంటి శుక్లాల శస్త్రచికిత్సలు,10 వేల మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసినట్లు తెలిపారు.తలకొండపల్లి మండల పరిసర గ్రామాలలో ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరంలో మొదటి రోజు 500 మందికి పైగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించగా 300మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.ఇందులో 166 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.మొదటి రోజు కంటి శుక్లాల సర్జరీలకై పేషెంట్ల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యమే తమకు అత్యంత ప్రాధాన్యమని,భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తరించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు హాజరైన నాయకులు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తూ ప్రజా సేవను చేతల్లో చూపిస్తున్న నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని కొనియాడారు.వందలాది మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు,వేలాది మందికి ఉచిత కంటి అద్దాలు అందించడం అభినందనీయమన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.శిబిరానికి తలకొండపల్లి మండలం మరియు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.వైద్యుల బృందం పేషెంట్లను పరీక్షించి అవసరమైన వారికి ఉచిత అద్దాలు అందించగా,శస్త్రచికిత్స అవసరమైన వారిని ఉచిత ఆపరేషన్ కోసం నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ ఎన్ఆర్ఐ సభ్యులు నారాయణ రెడ్డి,తలకొండపల్లి ఎంపీడీవో ఎం.సీతారావమ్మ,సర్పంచ్లు కటికల శేఖర్ యాదవ్,మెరిగేభారతమ్మ గోపాల్,అనిత శ్రీనివాస్,జంగమ్మ బాలస్వామి,నిర్మల శ్రీశైలం యాదవ్,కళ్యాణ్ నాయక్,ఉప సర్పంచ్ లు నూకం కోటీశ్వర్ ముదిరాజ్,విజయ్ కుమార్ గుప్తా,రమేష్ యాదవ్,నరసింహ,రమేష్ నాయక్,గోపాల్ నాయక్,సీనియర్ నాయకులు ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా,మాజీ సర్పంచ్ లు వెంకట్రాం రెడ్డి,అనురాద నరేందర్ గౌడ్,సీనియర్ నాయకులు దేవిడ్,అనిల్,రవీంద్ర రెడ్డి లతో పాటు వైద్యులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానానికి 20 ఏళ్లు. మిడ్జిల్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి,జూలై 04 (ప్రజాజ్యోతి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ అరంగేట్రం చేసి 20 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మిడ్జిల్‌లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు భూమిపూజ,శంకుస్థాపన కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు,ప్రజా ప్రతినిధులు,సహచర ఎమ్మెల్యేలతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,రైతులు,ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.రాజకీయ జీవితంలో 20 ఏళ్ల మైలురాయిని చేరుకుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందిస్తున్న రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజల ఆశయాలను,ఆకాంక్షలను ప్రభుత్వ విధానాలుగా మలచడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ముద్ర వేశారని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.సంక్షేమం,అభివృద్ధి,సామాజిక న్యాయం అనే మూడు స్తంభాలపై తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,పేదలకు రేషన్ కార్డులు,ప్రతి కుటుంబానికి సన్నబియ్యం,ఉచిత బస్సు,గృహజ్యోతి వంటి సంక్షేమ పథకాలు ఆయన ఆలోచనలకు,ప్రజా సంక్షేమ పాలనకు నిదర్శనమని అన్నారు.సామాజిక న్యాయాన్ని బలోపేతం చేసే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ,కులగణన వంటి చారిత్రాత్మక నిర్ణయాలు ముఖ్యమంత్రికి నిబద్ధతకు నిదర్శనాలని తెలిపారు.విద్య,వైద్యం ప్రతి పేద కుటుంబానికి హక్కుగా అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్స్,యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్,స్కిల్ యూనివర్సిటీ,స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి కార్యక్రమాలు భావితరాల భవిష్యత్తును తీర్చిద్దే దిశగా ముఖ్యమంత్రిగా తీసుకుంటున్న సంస్కరణలకు నిదర్శనమని అన్నారు.రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో చారిత్రాత్మక మార్పులకు వేదికగా మారిందని ఎమ్మెల్యే తెలిపారు.తెలంగాణను అభివృద్ధి,సంక్షేమం,సామాజిక న్యాయం,సుపరిపాలనలో దేశానికి ఆదర్శంగా నిలబెట్టాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.ప్రజా జీవితంలో రెండు దశాబ్దాల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరెన్నో విజయాలు సాధిస్తూ..తెలంగాణను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి గారు ఆకాంక్షించారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి ఆదర్శం

మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి
కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 80వ వర్ధంతి వేడుకలు



తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం, పోరాట స్ఫూర్తి భావితరాలకు శాశ్వత ఆదర్శమని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవరి సమత వెంకట్‌రెడ్డి అన్నారు. దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా శనివారం చేవెళ్లలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పాల్గొని కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దేవరి సమత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై అన్యాయానికి వ్యతిరేకంగా సాగిన పోరాటాలకు దొడ్డి కొమురయ్య అమరత్వం స్ఫూర్తినిచ్చిందన్నారు. ఆయన త్యాగం ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికీ స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి మున్సిపాలిటీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కురుమ సంఘం అధ్యక్షుడు కసిరే వెంకటేష్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల విముక్తి, భూమి, భుక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. దొరల నిరంకుశ పాలనకు ఎదురొడ్డి ప్రాణత్యాగం చేసిన కొమురయ్య పోరాట స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బహుజనుల హక్కుల కోసం పోరాడిన కొమురయ్య సేవలను ప్రభుత్వం మరింత విస్తృతంగా ప్రజలకు పరిచయం చేయాలని, కురుమల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కురుమ సంఘం సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా డిప్యూటీ కలెక్టర్, ఇన్‌స్పెక్షన్ అధికారి ఎం. జయచంద్రరెడ్డి
చేవెళ్ల డివిజన్‌లో తనిఖీలు నిర్వహించిన డిప్యూటీ కలెక్టర్



**చేవెళ్ల జూలై 04 (ప్రజా జ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కలెక్టర్, ఇన్‌స్పెక్షన్ అధికారి ఎం. జయచంద్రరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం చేవెళ్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎస్ఐఆర్ కార్యక్రమం అమలును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని 146వ పోలింగ్ స్టేషన్ (అజీజ్‌నగర్)ను సందర్శించి, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఇంటింటి ఎన్యూమరేషన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టి, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, ఫారాల పంపిణీతో పాటు డిజిటైజేషన్ ప్రక్రియను కూడా సకాలంలో పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తనిఖీ కార్యక్రమంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కె. పార్థసింహారెడ్డి, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్, మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ కోన రాకేష్‌కుమార్, నియోజకవర్గ ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ బి. పండు, బీఎల్‌వో సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మున్సిపాలిటీలో ఎస్ఐఆర్ ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల సంఘం తనిఖీ

ఫారం పంపిణీ, నమోదు ప్రక్రియను పరిశీలించిన సీఈఓ జయచంద్ర రెడ్డి
బీఎల్‌ఓలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులతో సమీక్ష



**మొయినాబాద్, జూలై 4 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి సీఈఓ జయచంద్ర రెడ్డి మొయినాబాద్ మున్సిపాలిటీని సందర్శించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్ )కార్యక్రమం అమలును పరిశీలించారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా ఫారం పంపిణీ, ఫారాల నింపడం, ప్రజలకు అవగాహన కల్పించే విధానాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు ( బి ఎల్ ఓ లు) ఫారాల పంపిణీ, నమోదు ప్రక్రియలో ఎదుర్కొంటున్న సమస్యలను సీఈఓ అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు చేస్తూ, ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్‌డీఓ, మున్సిపల్ కమిషనర్ (ఏఈఆర్ఓ), మున్సిపల్ సిబ్బంది, బీఎల్‌ఓలు పాల్గొని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చేపడుతున్న చర్యలను వివరించారు. ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఈఓ జయచంద్ర రెడ్డి సూచించారు,

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతి



**తలకొండపల్లి, జూలై04 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర పిలుపుమేరకు ఉద్యోగ, ఉపాధ్యాయ డి.ఎ,పి.ఆర్.సిలను వెంటనే ప్రకటించాలని పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ చేపట్టిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా శనివారం తలకొండపల్లి మండల తహసిల్దార్‌కు మెమోరాండం సమర్పించడం జరిగింది.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేయాలని తలకొండపల్లి మండల తాసిల్దార్ రమేష్‌కు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తపస్ అధ్యక్షులు సుఖమేటి మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ...ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఇవ్వాల్సినటువంటి డి.ఏ లను పిఆర్సిలను ప్రకటించకుండా దాట వేసుడు ధోరణిలో ప్రభుత్వ ఉందని ఉద్యోగ ఉపాధ్యాయులకు చట్టబద్ధంగా ఇవ్వాల్సిన డి ఎ, పిఆర్సి లను ఇవ్వకుండా కొత్త ఆలోచనల వైపు మళ్లిస్తూ వారిని కించపరిచే విధంగా చేస్తున్నందుకు బాధను వ్యక్తం చేస్తూ ప్రభుత్వాన్ని తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరడం జరిగింది.ప్రభుత్వ వైఖరి మారకపోతే ఉద్యోగ ఉపాధ్యాయులు ఉద్యమ బాట పడతారని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో తపస్ ప్రధాన కార్యదర్శి చుక్క శ్రీనివాస్,కోశాధికారి మహేష్, ఉపాధ్యాయులు సీతా,రాధా,శోభ,భార్గవి,యాదమ్మ,చెన్నమ్మ,రజిత,రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కు మెమోరాండం సమర్పించిన ఉపాధ్యాయులు:



కొడంగల్ జులై 4 ప్రజా జ్యోతి న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తపస్ (ఖ్రాఖా ) రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉద్యమ కార్యాచరణలో భాగంగా మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా మండల తహసిల్దార్ గార్లకు వినతి పత్రం సమర్పణం. తపస్ కొడంగల్ మండల శాఖ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నో హామీలను ఇచ్చింది . పిఆర్సి ప్రకటన చేస్తామని, పెండింగ్లో ఉన్న డీలను విడుదల చేస్తామని ,సిపిఎస్ రద్దు చేస్తామని ,ఉద్యోగ ఉపాధ్యాయుల జెడ్ పి జి పి ఎఫ్, టి స్ జి ఎల్ ఐ ,మెడికల్ బిల్లులు ,రిటైర్మెంట్ అయ్యే వారి అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను వెంటనే అమలు చేస్తామని చెప్పారు . పిఆర్సి కమిటీ వేసి 36 నెలలు గడిచిన కూడా కమిటీ నివేదికను తెప్పించుకోకపోవడం చాలా దురదృష్టకరం. ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయులు కరువు భత్యం అందక (06) పెండింగ్లో ఉండి, పిఆర్సి అమలు చేయడం లేదు.కావున ఉద్యోగుల సమస్యలు అన్నీ పరిష్కరించాలని లేని యెడల పోరాటం వురుటం చేయక తప్పదని తెలియచేయటం జరిగింది.ఇట్టి కార్యక్రమములో ఖ్రాఖా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వెంకటయ్య గారు ,నియోజకవర్గ భాధ్యులు జి.శ్రీనివాస్ రెడ్డి గారు,ప్రధాన కార్యదర్శి డి.నాగప్ప గారు,కె.నారాయణ గారు,సంగమేష్ గారు,బి లక్ష్మీనారాయణ గారు,రమేష్ గారు పాల్గొన్నార్

## పబ్బతి అంజనేయ స్వామి ఆలయంలో సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు

**నాగర్ కర్నూలు :** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శనివారం నాగర్కర్నూల్ జిల్లా ఉరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 10 కోట్ల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఉరుకొండపేట గ్రామంలో కోలాహలం నెలకొంది. రాజకీయ ప్రస్థానంలో జెడ్పీటీసీగా ఎన్నికైన 20 ఏళ్ల నాటి మరిచిపోలేని అనుభూతితో గ్రామంలో అడుగుపెట్టిన ముఖ్యమంత్రి కి ఆత్మీయులు, ఆనాటి పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆనాటి సహచరులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమావేశంలో అలనాటి తోటి సహచరులను అప్యాయంగా పలకరిస్తూ ఒక్కొక్కరితో కరచాలనం చేస్తూ వారి బాగోగులు అడుగుతూ ముఖ్యమంత్రి గారు గత అనుభవనాలను నెమరువేసుకున్నారు. కొందరు 20 ఏళ్ల కిందట దిగిన ఫోటోలను చూపిస్తూ పాత అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, , ఎంపీలు మల్లు రవి, , వేం నరేందర్ రెడ్డి, , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు ఘన నివాళి

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బహుముఖ ప్రజ్ఞాశాలి ఆర్థిక వ్యవహారాల్లో అపార అనుభవం కలిగిన స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి

# గట్టుఇప్పలపల్లిని మండలం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి వినతి



**తలకొండపల్లి,జూలై 04 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలం ప్రకటించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ మరియు జేఏసీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేయడం జరిగింది.20 ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తను రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన మిడ్జిల్లో జరిగిన కృతజ్ఞత సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బహిరంగ సభలో గట్టుఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ నిండు సభలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో తమ గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలం ప్రకటించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మండల కుమ్మర సంఘం అధ్యక్షుడిగా కుమ్మర వెంకటేశం...



**శంకర్ పల్లి, జూలై 4( ప్రజా జ్యోతి)** శంకర్పల్లి మున్సిపల్ లోని మల్లికార్జున ఫంక్షన్ హాల్లో మండల కుమ్మర కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు.మండల కుమ్మర సంఘం అధ్యక్షుడిగా శంకర్పల్లి మున్సిపల్ కు చెందిన పత్తేపురం కుమ్మర వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్న సంఘ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా కుమ్మర సంఘం అభివృద్ధికి మరింత కృషి చేస్తానని మరియు కుమ్మర కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా సాయికుమార్, ఉపాధ్యక్షులుగా పాండు, బాలరాజ్,లక్ష్మణ్, కోశాధికారిగా పాండు, ప్రచార కార్యదర్శులుగా రాజు, వాసు, కార్యదర్శులుగా ఆంజనేయులు, పరమేష్,ముత్యాలు, గౌరవాధ్యక్షులుగా నారాయణ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.మండల కుమ్మర సంఘం యూత్ అధ్యక్షుడిగా వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా రాజు ఎంపికయ్యారు,ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కుమార్, వెంకటేష్,రఘు, వెంకటేశం,మహేష్ తదితరులు ఉన్నారు.

# కోర్టు కేసుల్లో ఉన్న భూములలోకి అధికారులు రావద్దు

సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహా

వేసిన పంటల విధ్వంసానికి పాల్పడితే ఎలా.?

ఫార్మా భూములను పరిశీలించిన ఆర్డీవో శ్రీనివాసరెడ్డి

రైతుల సమస్యల్ని ఆర్డిఓ దృష్టికి తీసుకెళ్లిన నరసింహా



**యాచారం, జులై 4 (ప్రజాజ్యోతి):** ఫార్మాసిటీ భూ సేకరణలో కోర్టు కేసులో ఉన్న భూముల్లోకి అధికారులు అక్రమంగా చొరబడి పోలీసు బలగాలచే భూములు చదును చేసే పనుల్ని మానుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ చెప్పారు. శనివారం మేడిపల్లిలో ఫార్మ భూముల పరిశీలనకు వచ్చిన ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డితో నరసింహ మాట్లాడారు. పంట వేసిన భూముల్లో యంత్రాల సహాయంతో వేసిన పంటల విధ్వంసానికి పాల్పడితే ఎలాగని ప్రశ్నించారు. రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని చెప్పారు. కోర్టు కేసులో ఉన్న భూముల్లోకి రావద్దని పలుమార్లు ఇక్కడి రైతులు వారిస్తున్న వినకుండా పైపెచ్చు రైతుల్ని భయభ్రాంతులకు గురి చేస్తూ వేసిన పంటల్ని ధ్వంసం చేయడం అధికారుల అనాగరిక చర్య అవుతుందని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ఇళ్ల స్థలాల సర్టిఫికెట్లు ఇవ్వాలని, పొలాల్లో ఉన్న బోర్లకు, పౌల్ట్రీ ఫారాలకు, గేదెల కొట్టాలకు అన్నింటికీ పరిహారం ఇచ్చేవరకు రైతుల భూముల్లోకి రావద్దని కోరారు. పలువురు నాయకులు రైతులు ఆర్డిఓ ను కలిసిన వారిలో ఉన్నారు.

## స్పార్స 2026 భేటీలో పాల్గొన్న కేటీఆర్

**హైదరాబాద్ :** ఫిల్మ్ నగర్లోని ఏఖీఅ కన్వెన్షన్లో జరిగిన 'స్పార్స – 2026' వార్షిక సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమాజ సేవకు అంకితమైన 'టచ్ ఏ లైఫ్' (ఎనీబీఇష్ట్ర జీ ఒతిటవ) థీమ్తో సాగుతున్న ఈ సంస్థ, మహిళల విద్య, స్కిల్ డెవలప్మెంట్ మరియు ఉపాధి అవకాశాల కల్పన ద్వారా వేలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ సమావేశంలో కేటీఆర్ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. తన 50వ పుట్టినరోజును పురస్కరించుకుని, ఆర్థికంగా వెనుకబడిన 50 మంది యువతుల చదువు మరియు సాధికారత బాధ్యతను స్వీకరించారు. ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎవరైనా అవసరంలో ఉన్నప్పుడు సహాయం చేయడం మానవత్వమని, భవిష్యత్తులో ప్రభుత్వ పరంగా కూడా ఇలాంటి సత్కార్యాలకు పూర్తి సహకారం అందిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్‌కు ఘన వీడ్కోలు

డిఆర్‌డీఓగా పదోన్నతి.. ఖమ్మంకు బదిలీ



**చేవెళ్ల జూలై 04 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించి డిఆర్‌డీఓగా పదోన్నతి పొందిన ఏ. శ్రీనివాస్‌కు కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సంవత్సర కాలంగా చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన శ్రీనివాస్ ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందించి మంచి గుర్తింపు పొందారని సహోద్యోగులు కొనియాడారు. పదోన్నతి సాధించడం ఆనందదాయకమని పేర్కొంటూ, కొత్త బాధ్యతల్లోనూ అదే నిబద్ధతతో పనిచేసి మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. డిఆర్‌డీఓగా పదోన్నతి పొందిన అనంతరం ఖమ్మంకు బదిలీపై వెళ్తున్న శ్రీనివాస్‌కు కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంటరీ రైటర్స్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి:ఏజీఎం వెంకట్ రెడ్డి.





**రంగారెడ్డి జూలై 4 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని శ్రీ చైతన్య పాఠశాల దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏజీఎం వెంకట్ రెడ్డి అన్నారు. శనివారము గాయత్రి నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో హరితోదయ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటి ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని అన్నారు. పర్యావరణ రక్షణ పై విద్యార్థులకు చక్కని సలహాలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రవీందర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ రఘువంశీ కృష్ణ , గాయత్రి నగర్ శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి గీత , డీన్ వేణుగోపాల్ , ఏవో భాస్కర్ , సీసీఈ ఇంచార్జ్ గౌసియా , ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తలకొండపల్లి,జూలై 04 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన శానమోని రాములమ్మ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ శనివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ నరేష్ రాజ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దర్వుల శంకర్,మార్న మల్లయ్య,వార్డు సభ్యులు దర్వుల యాదయ్య,దర్వుల రజనీకాంత్,దర్వుల గోపాల్,దర్వుల రాజు దర్వుల పాండు,దర్వుల సంతు,దర్వుల మల్లేష్,దర్వులమహేష్,దర్వులశ్రీశైలం,దర్వుల రవి,బతికే బాలు,మార్చ సాయి,గ్రామ పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో రైతులకు మెరుగైన పరిహారం

ఆర్డీవో శ్రీనివాసరెడ్డి

అనుకూలంగా పరిహారం ఇచ్చేలా చర్యలు చేపడతాం

తహసిల్దార్ కార్యాలయంలో రైతులతో సమావేశం



**యాచారం, జులై 04 (ప్రజాజ్యోతి):** ఫార్మాసిటీ రోడ్డు విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులతో ఆర్డీవో శ్రీనివాసరెడ్డి పలువురు రైతులతో శనివారం తహసిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. భూములు కోల్పోతున్న రైతుల విషయంలో సర్వేను పకడ్బందీగా నిర్వహించి సర్వే మేరకు రైతులెవరికి నష్టం జరగకుండా ఉండేలా రైతులందరికీ మెరుగైన పరిహారం ఇవ్వాలని, అదేవిధంగా భవిష్యత్తులోనూ మరింత రోడ్డు వెడల్పు చేయబోమని హామీ ఇవ్వాలని పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులంతా ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ.. భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు సరైన న్యాయం జరిగేలా నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటామని చెప్పారు. ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రైతులంతా రోడ్డు వెడల్పుకు సహకరించాలని చెప్పారు. రైతుల అభిప్రాయాల సేకరణ మేరకు వారికి అనుకూలంగా పరిహారం ఇచ్చేలా చర్యలు చేపడుతామన్నారు. ఫార్మాసిటీ ఫ్యూచర్ సిటీతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రోడ్డు విస్తరణ పనులకు రైతులంతా సహకరించాలని చెప్పారు. కార్యక్రమంలో తహసిల్దార్ అయ్యప్ప, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు,